వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టికలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన
ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల,
నర్సీపట్నం, అద్దంరోడ్డు, తాళ్లపాలెం,
ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి,
ఆనందపురం, తగరపువలస,
విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 166 విశాఖపట్నం, 12 ఏప్రియల్ 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

జీవీఎల్ చొరవతో మరలా విశాఖ విజయవాడల్లో ప్రారంభం కానున్న ఎయిర్ కార్గో సేవలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల ఒకటో తేదీ నుండి విశాఖపట్నం విజయవాడ ఎయిర్‌పోర్ట్ ల నుండి కార్గో ఎగుమతి కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయిన నేపథ్యంలో అనేక మంది ఎగుమతిదారుల వాణిజ్య వ్యవహారాలు పూర్తిగా స్తంభించి పోవడం జరిగింది. ఇందులో ప్రధానంగా ఆక్వా రంగానికి చెందిన వాణిజ్య వేత్తలు తీవ్ర ఇబ్బందులకు గురవ్వడం జరిగింది..

ఈ విషయం తెలిసిన వెంటనే బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహారావు గారు ఎగుమతి దారులు మరియు విశాఖ ఎయిర్ పోర్ట్ అధికారులతో సంప్రదించి కార్గో రవాణా ఆగిపోవడానికి గల కారణాలను సమీక్షించడం జరిగింది.. కొన్ని భద్రతా కారణాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ బిసిఎస్ గత కొద్ది కాలం క్రితం కొత్త నిబంధనలను నిర్దేశించిన నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తిందని తెలియ వచ్చింది

వెంటనే గత రెండు రోజులుగా ఎంపి శ్రీ జీవీఎల్ కేంద్ర ప్రభుత్వ సివిల్ ఏవియేషన్ అధికారులతోనూ మరియు DG-BCAS , DG- ఎయిర్‌పోర్ట్ అథారిటీ కార్గో లాజిస్టిక్స్ (AAICLAS)లతో సంప్రదిస్తూ వెంటనే ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టులలో ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడలలో తలెత్తిన ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది.

ఎంపి జీవీఎల్ చొరవతో BCAS ఇచ్చిన ప్రత్యేక అనుమతులకు లోబడి ఏపీలోని ఎయిర్‌పోర్ట్ లకు ఇండిగో ఎయిర్ లైన్స్ ద్వారా కార్గో సేవలను పునరుద్ధరించే విధంగా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ (AAICLAS) మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ కుమార్ IAS వెంటనే ఇండిగో యాజమాన్యంతో సంప్రదించి త్వరలో కార్గో సేవలను పునరుద్ధరించే విధంగా నిర్ణయించగా ఈ విషయాన్ని స్వయంగా సివిల్ ఏవియేషన్ అధికారులే ఈరోజు ఎంపీ జీవీఎల్ గారికి తెలియ చేసి కార్గో సేవలను త్వరలో పునరుద్ధరిస్తామని తెలియ చేశారు.

దీనిపై జీవీఎల్ స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగుమతులపై ప్రధాన పాత్ర పోషించే ఆక్వారంగం మాత్రమే కాక ఇతర ఎగుమతులకు ఎటువంటి ఆటంకం ఎదురైన తాను పరిష్కారానికి కృషి చేస్తానని, దీనిపై ఎటువంటి సహాయానికైనా ఎగుమతిదారులు తనను సంప్రదించవచ్చని తెలియజేశారు.

ఆరోగ్యానికి బాసటగా... సంక్షేమానికి మద్దతుగా జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం

విజయనగరం: ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. వైద్యారోగ్య రంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజలకు సత్వర సేవలందించాలని, వారిని అన్ని విధాలుగా సంరక్షించాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన అధ్యక్షతన జరిగింది.

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లు ఎ. సూర్యకుమారి, నిశాంత్ కుమార్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, నెల్లిమర్ల, బొబ్బిలి, పార్వతీపురం ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, అలజంగి జోగారావు, జడ్పీ సీఈవో అశోక్ కుమార్, రెండు జిల్లాల అధికారులు, సభ్యులు తదితరులు సమావేశంలో భాగస్వామ్యమయ్యారు.

సర్వ సభ్య సమావేశంలో భాగంగా ముందుగా ఆయా విభాగాల నుంచి జిల్లా స్థాయి అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. పలు సమస్యలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తగా అధికారులు సమాధానం ఇచ్చారు. భవిష్యత్తులో తీసుకోదోయే చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా సచివాలయాల సర్వుటాట, విశాఖ - రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పనులు జరిగే గ్రామాల్లో రోడ్డు మరమ్మతులు, ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రత్యేక సేవలు, సీజనల్ వ్యాధులు, మలేరియా వ్యాధి నివారణ, గృహ నిర్మాణాలు, రేషన్ పంపిణీ, అంగన్ వాడీ సేవలు తదితర అంశాలు చర్చకు వచ్చాయి.

ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమంతో పాటు, ఆరోగ్యానికి పెద్దపీట వేయాలని ఆ దిశగా ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్లాలని సూచించారు. జలజవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయిలు వేయించాలని, అవసరమైన చోట్ల విద్యుత్ మీటర్లు వేయించాలని చెప్పారు. గడప గడపలో వచ్చిన సమస్యలపై ప్రతిపాదనలు పంపించామని కానీ వాటికి సంబంధించిన పనులు కాలేదని సభ దృష్టికి తీసుకురాగా లిస్టు పంపించాలని ఛైర్మన్ పేర్కొన్నారు. పేద ప్రజలకు స్థానికంగా వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానం తీసుకొచ్చిందని దాని ప్రయోజనాలు అందరికీ అందేలా అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని పని చేయాలని చెప్పారు. అలాగే విభిన్న ప్రతిభావంతుల విభాగం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ఎలింకో ద్వారా వికలాంగులకు పరికరాలు అందజేస్తున్నారని దీనిపైన కూడా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి విభిన్న ప్రతిభావంతులకు సహాయపడాలని సూచించారు.

రక్త హీనత సమస్య రాకుండా వైద్యారోగ్య సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని పాఠశాలలను సందర్శించి హెచ్.బి. పరీక్షలు చేయించాలని చెప్పారు. సీహెచ్‌సీలకు అనుబంధంగా పని చేసే పీహెచ్‌లలో సాంకేతిక సమస్యలను తొలగించి సేవలు విస్తృతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మైలేరియా వచ్చిన వారిని వికలాంగులుగా గుర్తించి ఆర్థిక సాయం అందించాలని పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సభ దృష్టికి తీసుకురాగా.. దీనిపై తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపించాలని జడ్పీ ఛైర్మన్ పేర్కొన్నారు. కోవిడ్ అనంతరం సంభవిస్తున్న ఘటనలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గుమ్మడిగూడ పంచాయతీలో గృహ నిర్మాణ లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్లో కనిపించలేదని సంబంధిత జడ్పీటీసీ

(మిగతా 2లో)

లక్షలాది మందికి ప్రాణాలు పోస్తున్న టాటా క్యాన్సర్ ఆసుపత్రి

అగనంపూడి/అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): (అనకాపల్లి కి 5కి.మి. దూరం) టాటా హాస్పటల్ లో కేన్సర్ కు సంబంధించిన అత్యున్నత నిపుణులైన డాక్టర్లు 10మంది కేస్ డిస్కస్ చేసి చావు అంచుకు వెళ్లిన వారిని కూడా బ్రతికిస్తారు.ఆరోగ్య శ్రీ కార్డ్,తెల్ల రేషన్ కార్డ్ వారికి ఉచితంగా వైద్యం చేస్తారు. మిగిలినవారికి కార్పొరేట్ హాస్పటల్ లో 15 లక్షలు ఖర్చు అయితే ఇక్కడ 50 వేలు అవుతుంది. ఇక్కడ డాక్టర్లు ,స్టాఫ్ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తారు. హాస్పటల్ చాలా పరిశుభ్రంగా ఉంటుంది. ఇది కేన్సర్ పేషంట్లకు ప్రాణ భిక్ష పెట్టే దేవాలయం లాంటిది.

ఇది కేంద్ర ప్రభుత్వ సహకారంతో టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, ముంబై వారు నిర్వహిస్తున్న కేన్సర్ హాస్పటల్.

ముంబై లో కూడా టాటా కేన్సర్ హాస్పటల్ ఉంది.అక్కడ వందలాది మంది నిపుణులైన డాక్టర్ల తో సుమారు 200 ఎకరాల విస్తీర్ణం లో కేన్సర్ హాస్పటల్ టాటా గ్రూప్ వారు నడుపుతూ లక్షలాది ప్రాణాలు నిలుపు చున్నారు.

కలుషిత ఆహారం,వాతావరణం వలన మనము తరచు మనకు తెలిసిన వారు ఎవరికరు కేన్సర్ రోగులను చూస్తున్నాం. చాలా కార్పొరేట్ హాస్పటల్స్ దానిని ఆసరాగా చేసుకుని అరకొర వైద్యం అందించి లక్షలాది రూపాయలు వసూలు చేసి,వారి ప్రాణాలు కూడా హరింప చేస్తున్నారు.

ఈ హాస్పటల్ లో కొత్తగా వొచ్చేవారు, ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స పొందాలని అనుకుంటే కొంచెం సహనం కావాలి. మొదటి రోజే డాక్టర్ ని కలవాలి అనే ఉత్సాహం ఉండకూడదు. కొంచెం ప్రాసెస్ కి టైమ్ పడుతుంది.

డాక్టర్స్, నర్సులు, ఇంకా ఇతర స్టాఫ్ చాలా చాలా ఫ్రెండ్లీ గా ఉంటున్నారు. మనకు చికిత్స కోసం అడిగే డౌట్ లను అర్థం అయ్యేలా చెప్తున్నారు

కాన్సర్ పేషెంట్ లు ఎవరైనా మీ దగ్గర్లో ఉన్నా, మీకు తెలిసిన వారైనా, మీ కుటుంబ సభ్యులు అయినా ఒకసారి ఈ ఆసుపత్రి కి తీసుకొనివెళ్ళండి.

వారి ప్రాణాలు కాపాడండి

మిగిలిన హాస్పిటల్ లో అంతంత మాత్రమే వైద్యం అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీ తో అన్ని ఉచితంగా అని ప్రకటన లు చేసి బ్లెడ్ టెస్టులు, స్కానింగ్ లు అంటూ డబ్బులు తీసుకుంటున్నారు

ఈ ఆసుపత్రి లో అన్ని ఉచితంగా లభించును. ఆరోగ్య శ్రీ లేకుండా కూడా అతి తక్కువ ఫీజులతో మెరుగైన వైద్యం అందిస్తున్నారు

ఈ ఆసుపత్రి గురించి మన ఆంధ్రప్రదేశ్ లో తక్కువ మందికి తెలుసు. ఇదే ఆసుపత్రి ని చత్తిస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్ర ప్రజలు ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు.

న్యాయవాదిపై సీజేఐ తీవ్ర ఆగ్రహం

తాను చేసిన పిటిషన్ పై ముందస్తు విచారణ కోసం ప్రయత్నించిన ఓ న్యాయవాదిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తన అధికారాలను సవాల్ చేయొద్దంటూ హెచ్చరించారు. సుప్రీంకోర్టులో ఈ రోజు ఈ అసాధారణ ఘటన చోటుచేసుకుంది.

ఓ కేసును ఈ నెల 17న విచారణ జరిపేందుకు సీజేఐ లిస్ట్ చేశారు. అయితే అంతకన్నా ముందే విచారణ జరిపేందుకు మరో బెంచ్ ముందుకు పిటిషన్ ను తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సీజేఐని సదరు లాయర్ కోరారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జస్టిస్

(మిగతా 2లో)

Sugar Free
Fitearly
సడివయస్సులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
ఫిట్ ఎర్లీ
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ బక్థార్న్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల
నుండి సేకరించిన విశిష్ట వన
మూలిక సమ్మితమైన "ఫిట్ ఎర్లీ"
విశిష్టానుభవం గల పరిశోధకులచే
రూపొందించబడింది. అంతేకాక
ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన
శాలలో అన్ని విధములుగా
పరీక్షించబడి సంతృప్తి
కరమైన ఫలితాలను
ప్రకటించుకోబడిన ఉపహారం
ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

సమాజానికే జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి పూలే



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజానికే తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఏయూలోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విద్యతో సమాజంలో విప్లవాన్ని, సాధికారతను సాధించవచ్చని ఆచరణలో పూలే చూపారన్నారు. సామాజిక మార్పులకు నాంది పలికి మహనీయుడిగా అందరి మనసుల్లో నిలిచిపోయారన్నారు.

బి.ని లైజన్ ఆఫీసర్ ఆచార్య పి.విశ్వాధర మాట్లాడుతూ సామాజిక దురాచారాలను రూపుమాపడానికి కృషిచేసిన సంఘ సంస్కర్తగాపూలే నిలుస్తారన్నారు. ఉత్తమ పౌరులుగా యువతరం ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య కె.విశ్వేశ్వర రావు మాట్లాడుతూ దేశ యువతకు స్ఫూర్తిగా పూలే జీవితం నిలుస్తుందన్నారు. సాంఘిక దురాచారాలపై ఆయన అలుపెరగని పోరాటాన్ని వేసారని గుర్తుచేసారు.

విద్య విభాగాధిపతి డాక్టర్ టి.షారోన్ రాజు మాట్లాడుతూ సామాజిక శాస్త్రవేత్తగా మహాత్మ జ్యోతిరావు పూలే నిలుస్తారన్నారు. సమాజంలోని అసమానతలు, వివక్షతలపై అవిశ్రాంత పోరాటాన్ని ఆయన చేసారన్నారు. విద్యతో వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి ఆయన మహిళా విద్యను సైతం ప్రోత్సహించారన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహారావు, కె.శ్రీనివాస రావు, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి,వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్యులు ఎన్.హరనాథ్, ఎన్.వి.డి పాల్, జి.సుధాకర్, పి.వెంకటేశ్వర్లు,రమేష్ బాబు, టి.వి.కృష్ణ, మరియు డాక్టర్ కె.ఎన్.ఎన్ మూర్తి,డాక్టర్ బాలకృష్ణ, ఎం.రాంబాబు, పైతాని ప్రసాద్ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో పలు పూల మొక్కలను నాటారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఆరోగ్యానికి బాసటగా... సంక్షేమానికి మద్దతుగా
జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం

సభ్యురాలు సభ దృష్టికి తీసుకురాగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని పార్వతిపురం కలెక్టరును కోరారు. బాడంగిలో ఇళ్ల స్థలాలకు సంబంధించి పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వటం లేదని జడ్పీటీసీ సభ్యుడు చెప్పగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని బొబ్బిలి ఆర్డీవోకు జడ్పీ చైర్మన్ సూచించారు. కొత్తపెంట పంచాయతీతో తలెత్తిన సాంకేతిక ఇబ్బందుల వల్ల జీతాలు రావటం లేదని బొబ్బిలి ఎమ్మెల్యే చెప్పగా మన్యం కలెక్టర్ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మిషన్ వాత్సల్యకు సహకరించండి

అనాథ పిల్లల కోసం నూతనంగా అందుబాటులోకి వచ్చిన మిషన్ వాత్సల్యకు అధికారులు సహకరించాలని జడ్పీ చైర్మన్ సూచించారు. అర్హులైన వారికి సంబంధిత ధృవీకరణ పత్రాలు మంజూరు చేసే విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని చెప్పారు.

104, 108 వాహనాలకు ప్రత్యేక షెడ్లు

వివిధ మండలాలకు కేటాయించిన 104, 108 వాహనాలు నిలుపదల చేసేందుకు ప్రత్యేక స్థలం లేకపోవటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎండలో, వానలో బయటే ఉండటంతో రంగులు వెలిసిపోతున్నాయని జడ్పీటీసీ సభ్యురాలు సభ దృష్టికి తీసుకురాగా జడ్పీ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. వాటి కోసం ప్రత్యేకంగా షెడ్లు నిర్మించాలని, దీనికి సంబంధించి అంచనాలను త్వరితగతిన తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నమావేశంలో భాగంగా విజయనగరం జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి మాట్లాడుతూ వైద్యపరమైన సేవల కోసం ఆర్.ఎంపీల వద్దకు వెళ్లరాదని హెచ్చరించారు. శిక్షణ పొందిన వైద్యులనే సంప్రదించాలని సూచించారు. ఆరోగ్యపరమైన అలవాట్లు మార్చుకోవాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. ప్రసవాల విషయంలో సిజేరియన్ల సంఖ్య తగ్గాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. పార్వతీపురం కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రక్షణనత నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గుర్తు చేశారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నామని వివరించారు. సచివాలయాల ద్వారా సేవలను విస్తృతం చేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

సమావేశంలో విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, నెల్లిమర్ల, బొబ్బిలి, పార్వతీపురం ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, అలజంగి జోగారావు, జిల్లా పరిషత్ సీఈవో ఆశోక్ కుమార్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదిపై సీజేఐ తీవ్ర ఆగ్రహం

చంద్రచూడ్.. "మీ కేసు విచారణ 17వ తేదీన లిస్ట్ అయింది. ఇప్పుడు 14న విచారణ కోసం ఇంకో బెంచ్ ముందుకు వెళ్లాసిన చెబుతున్నారు. నా దగ్గర ఇలాంటి ట్రిక్స్ పని చేయవు. మీ కేసు విచారణ 17నే చేపడతాం" అని తేల్చి చెప్పారు.

దీంతో సదరు న్యాయవాది.. సీజేఐకి క్షమాపణలు చెప్పారు. బదులిచ్చిన జస్టిస్ చంద్రచూడ్.. "మీ క్షమాపణలను అంగీకరిస్తున్నాం. నా అధికారాలను సవాల్ చేసేందుకు ప్రయత్నించకండి" అని స్పష్టం చేశారు. తన అధికారాల జోలికి రావద్దని హెచ్చరించారు. గత నెలలోనూ ఇలానే ఓ న్యాయవాది తీరుపై సీజేఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ విషయంలో న్యాయవాది పట్టుబట్టడంతో .. "నన్ను బెదిరించాలని చూడకండి. మీ బెదిరింపులకు లొంగను" అని వ్యాఖ్యానించారు.

సాంఘిక సామాజిక సంస్కర్త పూలే

కాకినాడ, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో సాంఘిక, సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడ జజిహెచ్-మెక్లారిన్ స్కూల్ రోడ్డ కూడలిలోని ఆయన విగ్రహానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగాగీత, జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా, శాసనమండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు, కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ అంటరాని, అట్టడుగు వర్గాల ప్రజలకు సాంఘిక న్యాయం, సమాన హక్కుల కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించిన గొప్ప సంస్కర్త జ్యోతిబా పూలే అని అన్నారు. సామాజిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్న ఆ రోజుల్లో బడుగు బలహీన వర్గాల ఉన్నతి కొరకు దాదాపు 16 పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. తన భార్య అయిన సావిత్రి బాయి పూలేకు విద్య నేర్పించడమే కాకుండా ఆమెను ఆధునిక భారత దేశంలో ప్రథమ ఉపాధ్యాయిని గా తీర్చిదిద్దారు. మహిళల కొరకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. విద్య లేనిదే విజ్ఞానం లేదని, విజ్ఞానం లేనిదే నైతికత లేదని, నైతికత లేనిదే ఐక్యత లేదని, ఐక్యత లేనిదే శక్తి లేనిదని ఈ శక్తి లేకనే అణగారిన వర్గాలు అణచి వేయబడుతున్నాయని ఇలాంటి అనేక అనర్థాలకు కారణం అవిద్య అని గుర్తించి, అవిద్యను పారద్రోలడానికి జ్యోతిబా పూలే ఎంతో కృషి చేశారన్నారు. విద్య ఒకటే బానిసత్వం నుంచి దూరం చేస్తుందని అటువంటి విద్యను చిత్తశుద్ధితో మనోధైర్యంతో శ్రద్ధతో అభ్యసించాలని ఈ సమాజానికి గొప్ప సందేశం ఇచ్చారని ఆయన తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పూలే ఆశించిన సమాజానికి అనుగుణంగా బడుగు వర్గాల ప్రజలకు రాజకీయంగా 50 శాతం అవకాశం కల్పించడం ద్వారా వెనకబడిన వర్గాల ప్రజల మనసుల్లో ఒక అభినవ పూలే గా జగన్ మోహన్ రెడ్డి స్థానం సంపాదించారని ఎంపీ సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, బలహీనవర్గాల మీద జరుగుతున్న అన్యాయాలపై ఆమానవీయ సంఘటనల మీద పొరాటం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు. అట్టడుగు ప్రజల కోసం మహిళ స్థితిగతులు మెరుగుపరచడానికి స్త్రీ విద్యావ్యాప్తికి కోసం పూలే ఎంతో తపన పడ్డారని ఆమె తెలిపారు. స్త్రీ విద్య తప్పనిసరిగా సమాజాభివృద్ధికి ఉండాలని పొరాటం చేసిన మహనీయమైన వ్యక్తి పూలే అని అన్నారు. ఆయన భార్య అయిన సావిత్రి బాయి పూలేను విద్యావంతురాలుగా తీర్చిదిద్ది, భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలబెట్టినందుకు దేశంలో ఉన్న మహిళలు అంతా గర్వపడుతున్నామని రాష్ట్రంలో పూలే ఆశయ సాధనకు అనుగుణంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చక్కని పరిపాలన అందిస్తున్నారన్నారు. ప్రధానంగా స్త్రీ విద్యకు బలహీన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఎంపీ వంగాగీత తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బక్వ బోష్ మెంబర్ షేక్ అబ్దుల్ బషీర్ రుద్దీన్, కాకినాడ ఆర్డీవో బీవీ రమణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి టీవీఐ ప్రసాద్, కాకినాడ అర్బన్ తహసీల్దార్ సీతాపతి రావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్‌తో రోబోట్లను రూపొందించిన ఎథెన్స్వా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎథెన్స్వా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (గతంలో KLK ఎలక్ట్రికల్ లిమిటెడ్ అని పిలిచేవారు, ఇది సాంకేతిక పరిష్కారాల ప్రదాత, ఇది వేగవంతమైన ప్రోటోటైపింగ్ ద్వారా కార్పొరేట్ ఆవిష్కరణలలో ప్రత్యేకత కలిగి ఉంది మరియు స్కేల్‌లో సాఫ్ట్‌వేర్ ఆటోమేషన్‌లను రూపొందించడం ద్వారా వేగంగా విస్తరించడంలో వారికి సహాయపడుతుంది. కంపెని కొత్త ప్రాజెక్ట్ రసీదును ప్రకటించింది. యునైటెడ్ స్టేట్స్‌లోని దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఎథెన్స్వా టెక్ ఇంక్ ద్వారా బిగ్ ఫార్ కన్సల్టింగ్ కంపెనీతో వ్యూహాత్మక రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ సేవలలో. ఎథెన్స్వా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఈఈఎల్) ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థల్లో పెరుగుతున్న డిమాండ్‌ను ఉపయోగించుకునేందుకు, అల్ మరియు ఫిజికల్ రోబోట్‌లతో కూడిన డిజిటల్ వర్క్‌ఫోర్స్ (రోబోటిక్ ప్రాసెస్ ఏజెంట్లు)తో దాన్ని పెంపొందించడం ద్వారా శ్రామిక శక్తి ఉత్పాదకతను పెంపొందించే విధానాన్ని మార్చడానికి ఒక కేంద్రీకృత చొరవను ప్రారంభించింది. ఈ ఉత్పాదకతపై. రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ అనేది సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ, ఇది డిజిటల్ సిస్టమ్‌లు మరియు సాఫ్ట్‌వేర్‌తో పరస్పర చర్య చేసే మానవ చర్యలను అనుకరించే సాఫ్ట్‌వేర్ రోబోట్‌లను రూపొందించడం, అమలు చేయడం మరియు నిర్వహించడం సులభం చేస్తుంది. మనుషుల మారిగానే, సాఫ్ట్‌వేర్ రోబోట్‌లు స్క్రీన్‌పై ఏముందో అర్థం చేసుకోవడం, సరైన కీస్ట్రోక్‌లను పుట్టి చేయడం, సిస్టమ్‌లను నావిగేట్ చేయడం, డేటాను గుర్తించడం మరియు సంగ్రహించడం మరియు వినియోగదారు నిర్వచించిన అనేక రకాల చర్యలను చేయడం వంటి పనులను చేయగలవు.

13 వ వార్డు లో జ్యోతిరావు పూలే జయంతి

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.కె.ఎం.ఎల్ నగర్ లో గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి వార్డ అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక వర్గాలలో విద్యావ్యాప్తికి పాఠశాలలు ప్రారంభించిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని, స్త్రీలకు విద్య నేర్పించడం, ఏతంత పునర్వివాహాలను ప్రోత్సహించడం వంటి ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టారని, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పొరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు మహిళా అధ్యక్షురాలు కే శిరీష, సచివాలయం కన్వీనర్లు పిల్లి వీర్రాజు, బేతా దుర్గారావు, అప్పలనాయుడు, పోలారావు, కొండమ్మ, చిట్టూరి సత్యనారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

12 వ వార్డు లో జ్యోతిరావు పూలే జయంతి



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12వ వార్డులో సైన్‌ఆర్పిఎ వార్డ అధ్యక్షులు కాన్నే టి సుబ్బారెడ్డి అధ్యర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏ బాలరాజు రొంగలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాయకులకు మత్స్యకారుల గోడు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ సముద్రం మీద కాలువల మీద చెరువుల మీద నదులు మీద చాపల పట్టుకొని జీవనం చేస్తున్న14 ఉపకులం ములు గల మత్స్యకార్లకు కనీసం మత్స్యకార భరోసా అయినా రెండు నెలలకు సరిపడా ఒక్కొక్క కుటుంబంకి నెలకు 10000/- చేలు చొప్పున 2 నెలలకు 20000 /-చేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న అంతేకాకుండా మత్స్య సంపద మా మత్స్యకారుల వల్ల కాదు నాశనం అయ్యేది మీ ప్రభుత్వాలు అభివృద్ధి అని పేరు చెప్పి పారిశ్రామికవేత్తలకు ఒప్పందం కుదుర్చుకుని పెట్టిన రసాయన ఫ్యాక్టరీల వదిలిన వ్యర్థ జలాల వల్ల మత్స్య సంపద నాశనం అవుతున్నది మరియు ఇతర కులాలు వారు మా వృత్తిని అడ్డ పెట్టుకొని మా మత్స్యకాళలో నట్టిడీ లోన్లు పొంది లక్షలు కోట్లు పెట్టి మర బోట్లు (సానా) బోట్లు కొని సముద్రం లో చేప పిల్లలు లేకుండా చేస్తున్నారు కనుక మా మత్స్యకార్యు పట్ట కొట్టి మమ్మల్ని గ్రామాల్లో వదిలి అన్నామో రాము చంద్రా అని మా మత్స్యకర కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు ఏ ప్రభుత్వం వచ్చినా వారికి ఇష్టం వచ్చిన హామీలు ఇచ్చి మా వలన పేద అమాయక మత్స్యకర్తను మబ్బు పెట్టి ఓట్లు చేయించికొని మాకు ఇచ్చిన ఏ ఒక్కమీని నెరవేర్చకుండా కనీసం మా పూర్వికలు నుండి పొరాడుతున్న ఎస్టీ జాతిని డిమాండ్ ను నెరవేర్చడం లేదుమరియు ప్రస్తుతం మా మత్స్యకార భరోసా అయినా 20000/- వేలు అయినా పెంచి అదికొమని డిమాండ్ చేస్తాన్నా మని ఆంధ్ర మత్స్య కార జేఏసీ సభ్యులు పత్రికా ముఖేకరులకు తెలియజేసారు.

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్ధాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

పంచాంగం

బుధవారం 12-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

తిథి : బ. సప్తమి రా. 01.47
నక్షత్రం : మూల ఉ. 11.15
వర్జ్యం : ఉ. 09.44 ల 11.15

మనం మర్చిపోయిన తెలుగు జాతి ముద్దుబిడ్డ.. రావ్ బహుదూర్ వీణం వీరన్న!

రావ్ బహుదూర్ వీణం వీరన్న..సబ్ ఇంజినీర్. ధవళేశ్వరం అనకట్ట ప్రాజెక్టు ప్రముఖ పాత్ర పోషించారు కాటన్ దొరకు కుడి భుజముగా,సొదర సమానుడిగా ఉండేవారు.ఈ ఇంజినీర్ గురించి చాలా మందికి తెలియదు.

ఉభయ గోదావరి జిల్లాలు సస్యశ్యామలం అవటానికి కారకుడు సర్ ఆర్థర్ కాటన్ దొర ..నిజమే,అయితే ఆయనకు చేదోడు వాదోడుగా సహకరించిన తొలి తెలుగు ఇంజినీర్ వీణం వీరన్న. ఈ గోదావరి జిల్లాలను అన్నపూర్ణ లా మార్చిన కాటన్‌దొర కి వెన్నెముకలా నిలిచిన ఇంజినీరు ఎవరు అంటే దాదాపు చాలా మందికి తెలియదు.

చరిత్ర 'చిత్తు'లో కలసిపోయిన ఆయన పేరే శ్రీ వీణంవీరన్న.

బ్రిటిష్ వారు అయిన కాటన్ దొర కు తనది కాని ప్రాంతంలో .తన భాష కాని వాళ్లతో అంత పెద్ద నిర్మాణ పనిని తలకెత్తుకున్న ఆయనకు తలలో నాలుకలా నిలిచారు వీరన్న. వీణం వీరన్న గారు వీరరాఘవమ్మ ..కొల్లయ్య దంపతులకు 1794. ..మార్చి 3న జన్మించారు. తండ్రి కొల్లయ్య మచిలీపట్టణంలో బ్రిటిష్ ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగిగా చేసేవారు. వీరన్న ప్రాథమిక విద్యను రాజమండ్రిలో పూర్తి చేసుకున్నారు.

ధవళేశ్వరానికి చెందిన వెంకాయమ్మ గారితో వీరన్న గారికి వివాహమైంది. వారికి వెంకటరత్నం, జనార్దనస్వామి కొల్లయ్య సీతారామస్వామి బాపమ్మలు సంతానం. మచిలీపట్టణం ఆంగ్లోఇండియన్ కళాశాలలో ఉన్నత విద్యను పూర్తిచేసిన వీరన్న తన తండ్రి సూచన మేరకు ఇంజినీరింగ్ చదివేందుకు బెంగాల్ వెళ్లారు. అప్పుడు ఆంగ్లేయుల ప్రధాన పాలన కేంద్రం కలకత్తా ఇంజినీరుగా ఆయన శిక్షణ మాత్రం మద్రాసులో సాగింది.

1840 నాటికి రాజమండ్రి వచ్చి సీటిపారుదల శాఖలో ఉద్యోగ జీవితం మొదలుపెట్టారు. ఆ సమయంలోనే 1844లో గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన ఆర్థర్ కాటన్ తో వీరన్నకి పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి కాటన్ దొరకు సహాయకుడిగా వీరన్న కొత్త జీవితాన్ని ప్రారంభించారు. తనకంటే వయసులో పెద్దవాడైన వీరన్నని కాటన్ దొర సొదర సమానుడిగా గౌరవించేవారు. ప్రయాణ సౌకర్యాలు అంతగాలేని ఆ కాలంలో కాటన్ దొర తో పాటు గోదావరి తీరం వెంబడి కాలినడకన, గుర్రాల మీద వెళ్తూ ఆనకట్ట నిర్మాణ పనులను వీరన్న పర్యవేక్షించారు.

రాజమండ్రి నుంచి ఆటు గోదావరి పుట్టే త్రయంబకం., ఇటు సముద్రంలో కలిసే వరకు దాదాపు 1500 కిలోమీటర్ల ఎగువ దిగువ పరివాహక ప్రాంతాల్లో, కాటన్ దొర విస్తృతంగా పర్యటించారు.

ఆ సమయంలో వీరన్న ఆయన వెన్నంటి ఉన్నారు. భోజన సదుపాయాలు లేని మార్గాల్లో,నెలల తరబడి ప్రయాణించిన వారిద్దరూ అరటి, మామిడి, జామపండ్లు తింటూ, గోదావరి నీళ్లు తాగుతూ ముందుకు సాగిపోయేవారు.

ఆనకట్ట నిర్మాణం సమయానికి తూర్పు- పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలు కలిసి రాజమండ్రి జిల్లాగా ఉండేవి. బ్రిటిష్ కాలంలో దేశాన్ని ఎన్ని కరువులు పీడించాయి. ఓ వైపు గోదావరి, కృష్ణా నదుల నీళ్లు వృథాగా సముద్రంలో కలిసేవి. మరోవైపు ప్రజలు కరవుల బారినపడి తీవ్ర ఇక్కట్ల పాలయ్యేవాళ్లు. దానితో ఈ నదుల నీళ్లను వ్యవసాయ అవసరాలకు వినియోగించుకునేలా చేయాలని సంకల్పించింది ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వం కాటన్ దొర ప్రాపల్సంతో!

ఈ పనికి కాటన్ దొర ని నియమించింది ప్రభుత్వం..! దీనికోసం ప్రణాళిక సిద్ధం చేసుకుని కాటన్ గారితో కలిసి వీరన్న మరుమూల ప్రాంతాల్లో సంచరిస్తూ, ఆయా ప్రాంతాల నైతులను చైతన్యపరిచారు. ఆనకట్ట పనులు ప్రారంభమైన తొలినాళ్లలో గోదావరి జిల్లాల నుంచి పనిచేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. దానితో ఒడిశా బెంగాల్ నుంచి వందలమందిని ధవళేశ్వరానికి రప్పించారు. వీరన్న వాళ్లకు కావాల్సిన శిక్షణ ఇస్తూ, రోజువారీగా చెల్లించే కూలీ డబ్బులిస్తూ నిక్కచ్చిగా ఇచ్చేవారు.

ఇది గ్రహించిన గోదావరి ప్రజలే కాకుండా, కృష్ణా గుంటూరు క్రమికులు కూడా తమంత తాముగా అనకట్ట నిర్మాణానికి ముందుకువచ్చారు. వీరన్న తన కుటుంబానికి ఉన్న పలుకుబడి పరిచయాలతో , మన్యప్రాంతం కోయవారిని కూడా అనకట్ట పనులకు కూడగట్టారు. పనికి కొత్తయిన వాళ్లకు తగిన శిక్షణ ఇప్పించారు. కూలీలను ఉత్సాహపరిచేందుకు పనిచేసిన ఆదివారం కూలి సొమ్మును కూడా శనివారం సాయంత్రమే ఇచ్చేవాళ్లు.

ఇది కూలీల్లో అనకట్ట నిర్మాణ అధికారులంటే విశ్వాసం పెరిగేలా చేసింది. వీరన్న క్రమికుల కోసం గోదావరి తీరాన నివాసాలు ఏర్పాటు చేసి, వాళ్ల ఆరోగ్య రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

మొత్తానికి 1851 నాటికి పదివేల మందికి పైగా క్రమికులను సమకూర్చి , ఈ మహాయజ్ఞం పూర్తయ్యేలా చేశారాయన. 1848, 1851లలో ప్రభుత్వం నుంచి సొమ్ము రావటం ఆలస్యమైనా పనులు ఆగకుండా క్రమికులను వీరన్న ఉత్తేజపరిచారు. ఆనకట్ట నిర్మాణానికి కంకణబద్ధులైన కాటన్ దొర.. వీరన్నపట్ల ఆంగ్లేయ (బ్రిటిష్) అధికారులకు అసూయ ఏర్పడింది. దాంతో వాళ్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసేవాళ్లు. వీటివల్ల ఒకానొక సందర్భంలో ఆనకట్ట నిర్మాణం ఆగిపోయిందనే వదంతులు కూడా వచ్చాయి.

అలాంటి సమయంలోనూ వీరన్న కాటన్ దొరల మీద ఉన్న గౌరవం విశ్వాసం క్రమికులతో ఏ ఆటంకాలు లేకుండా పనిచేయించింది. ఇదంతా గమనించిన ప్రభుత్వం తన అభిప్రాయాన్ని మార్చుకుని, ఆనకట్ట నిర్మాణానికి కావాల్సిన డబ్బు, ముడిసరకులను ఎప్పట్లా సరఫరా చేసింది.

చివరికి 1852 మార్చి 31 నాటికి పని పూర్తయింది. ఆనకట్ట పూర్తయ్యాకే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పేర్లు వాడుకలోకి వచ్చాయి.

వీరన్న సహకారం, కృషి, పట్టుదల, నిజాయతీ, అంకితభావం కారణంగానే తన కల నెరవేరిందని గ్రహించిన కాటన్ దొర, ఆంగ్లంలో స్వదస్తూరితో 'శ్రీ వీణెం వీరన్న అనే హైందవ పురుషోత్తముడు నాకు లభించకుండా ఉండి ఉంటే, నేను అనుకున్నట్లుగా ఇంతవేగంగా గోదావరి ఆనకట్టను పూర్తిచేయలేక పోయేవాణ్ణి' అని రాసుకున్నారు. ఇంతేకాకుండా వీరన్న శ్రమకు ప్రతిఫలంగా ఆయనకు ఇంకా ఏదైనా మేలు చేయాల్సిందిగా, ఈస్టిండియా కంపెనీని ఎక్ట్రోయా మహారాణిని అభ్యర్థించారు.

దాని ఫలితంగా కాటన్ ఆనకట్టకు సమీపంలో ఉన్న మెర్రిపాడు గ్రామశిస్తును (ఆ రోజుల్లో రూ.500కు పైగా) వీరన్నకు శాశ్వతంగా దఖలుపరిచింది. అంతేకాదు ఆయనకు రావుబహదూర్ బిరుదునిచ్చి సత్కరించింది. ఆనకట్ట నిర్మాణ సమయంలో అనేక పర్యాయాలు కాటన్ దొర అస్వస్థతకు గురయ్యారు. ఆర్థ్రేలియా, లండన్‌లకు నెలల తరబడి వెళ్లేవారు.అయినా వీరన్న కూలీలను సమన్వయపరుస్తూ నిర్మాణ పనులు సమర్థంగా నిర్వహించారు.

నిర్మాణ సమయంలోనూ, అనంతరం కురిసిన వర్షాల కారణంగా గోదావరికి వరదలు వచ్చి చిన్నాపెద్ద ప్రమాదాలు వచ్చి పడినా సకాలంలో ప్రభుత్వం ఆనకట్టకు తగిన మరమ్మతులు చేపట్టేలా చేశారాయన.

1852లో ఆనకట్ట నిర్మాణం పూర్తయిన నాటినుంచి 1867లో మరణించేవరకు, ధవళేశ్వరం హెడ్‌లాక్ క్వార్టర్స్‌లో వీరన్న చిరునామాగా ఉంది. ఆయన కోరిక మేరకు నేటి ధవళేశ్వరం హెడ్‌లాక్ ప్రాంతంలోనే , ఆయన పార్థివ దేహానికి దహన సంస్కారాలు జరిపి అప్తికలను గోదావరిలో నిమజ్జనం చేశారు. అంతేకాదు ఆయనను దహనం చేసిన ప్రాంతంలో ఉన్న రాతిగోడ మీద, వీరన్న పేరును ఆంగ్లంలో వి.వీరన్న రావ్ బహదూర్

సబ్‌ఇంజినీర్..1867..!

అని చెక్కించారు అప్పటి ఆనకట్ట ఉద్యోగులు.

1940లో బులుసు సాంబమూర్తి కాటన్ దొర విగ్రహం దగ్గరే వీరన్న వివరాలు తెలిపే శిలాఫలకాన్ని చెక్కించారు. 1986లో వచ్చిన వరదలో కాటన్ దొర విగ్రహంతోపాటు ఈ శిలాఫలకం కూడా కొట్టుకుపోయింది. 1988లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టి రామారావు ప్రోద్బలంతో, ధవళేశ్వరం బ్యారేజ్ దగ్గర నిర్మించిన కాటన్ మ్యూజియంలో వీరన్న చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఇప్పుడది మసకబారిపోయింది. తనకెంతో సాయమందించిన వీరన్నని , కాటన్ దొర మరవిపోలేదు. కానీ మనం మర్చిపోయాం. ఇలాంటి మహానుభావుల గురించి చెప్పుకోవడం ఎంతో అద్యవ్యం ..అయితే భావి తరాలకు ఇలాంటి గొప్ప వారి గురించి తెలిసేలా ప్రభుత్వాలు ఆయన విగ్రహాన్ని ఏర్పరిచి ..ఆయన జీవితచరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి.

విశాఖ సమాచారమ్

బుధవారం 12-04-2023

అతి పెద్ద వ్యాపారపు యజమాని జేడీ బిర్లా

జె.డి. బిర్లాగా పిలవబడే ఘన్ శ్యామ్ దాస్ బిర్లా భారతదేశపు అతి పెద్ద వ్యాపారపు సముదాయానికి యజమాని. ఆయన 1894 ఏప్రిల్ 10 వతేదీన పిలాని గ్రామంలో పుట్టాడు.

ఘన్ శ్యామ్ దాస్ తాతగారైన శివనారాయణ బిర్లా పిలాని ప్రాంతంలో పెద్ద వ్యాపారి. ఇతడు తరువాతి కాలంలో కలకత్తా వెళ్ళి బట్టల వ్యాపారంలో ప్రవేశించాడు. వ్యాపారం పుంజుకొన్న తరువాత పిలాని గ్రామంలో ఒక హవేలీ నిర్మించాడు. ఇప్పటికీ ఉన్న దానిని బిర్లా హవేలి అంటున్నారు. అతడు నవల్గర్ కుటుంబం నుండి ఘన్ శ్యామ్ దాస్ తండ్రి అయిన బలాదియోదాస్ను పెంపకానికి తెచ్చుకొన్నాడు.

వ్యాపారం

ఘన్ శ్యామ్ కూడా తాత తండ్రుల వలే కలకత్తా వెళ్ళి బట్టల వర్తకం సాగించాడు. దానితో పాటు వస్తుతయారీ యూనిట్లను దేశం నలుమూలలా స్థాపించాడు. 50 లక్షల పెట్టుబడి దాటిన తరువాత తన సోదరులతో కలిసి 1919లో గ్వాలియర్ పట్టణంలో సొంతానికి మిల్లు స్థాపించాడు. తరువాత బిర్లా రాజకీయాలలో రాణించాడు.1926లో బ్రిటిష్ వారి హయాంలో శాసనసభకు వెళ్ళాడు. తరువాత కార్ల వ్యాపారంలో ప్రవేశించి 1940లో హిందూస్తాన్ మోటార్స్ అనే సంస్థను స్థాపించాడు. దీని తరువాత సిమెంట్, ఇనుము, కెమికల్స్, ప్లాస్టిక్ పరిశ్రమలలో రాణించాడు. 1943 ప్రాంతంలో యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ (యుకో/uco) అనే సంస్థను కలకత్తాలో ప్రారంభించాడు. 1983 లో తన 90 వ ఏట మరణించాడు.

దేశంలో అతి బలహీన ముఖ్యమంత్రి జగన్ - జిల్లా అధ్యక్షులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటన చూసైనా జగన్ రెడ్డిలో మార్పు రాదని అందుకే దేశంలో అతి బలహీనమైన ముఖ్యమంత్రిగా పేరు పొందుతున్నారని ముమ్మాటికి చేతకానితనానికి అర్థం పడుతుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ పై విమర్శలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ నెలలు తెరబడి ఉద్యోగులు కార్మికులు అన్ని రాజకీయ పక్షాలు పోరాటం చేస్తున్న జగన్ రెడ్డి లో చలనం లేదని వైసీపీ పార్టీ తరపున 32 మంది పార్లమెంటు రాజ్యసభ సభ్యులుగా ఉన్నారని ఒకరోజు ఏ ఒక్క సభ్యుడు పార్లమెంట్ సమావేశంలో విశాఖపట్నం ఉక్కు ప్రైవేటీకరణ పై మాట్లాడలేదని కేంద్రాన్ని ప్రశ్నించలేదని నిజంగా విశాఖ ఉక్కు మీద కపట నాటకం ఆడుతున్న జగన్ రెడ్డి ఏనాడైనా అఖిలపక్ష పార్టీలతో సమావేశం అవడం గాని, ప్రధానమంత్రితో సమాసం ఏర్పాటు చేయలేదని అనేకసార్లు ఢిల్లీ వెళ్లి మొక్కుబడిగా వినత పత్రాలు ఇవ్వడం తప్ప ఏనాడు పోరాటం చేయలేదని కేంద్రాన్ని నిలదీయలేదని ఆ దమ్ము ధైర్యము ముఖ్యమంత్రి కి లేదని ఆయనపై ఉన్న కేసులను నుండి కాపాడుకోవడం కోసమే ఢిల్లీ ప్రయాణం చేస్తున్నారని, వ్యక్తిగత ప్రయోజనాలకు ఇస్తున్న సమయం రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రయత్నాలు లేవని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఇప్పటికే పలు సార్లు కేసీఆర్ స్పందించారని తాజాగా ఉక్కు ప్రైవేటీకరణకు బిడ్డికు పిలిస్తే తెలంగాణ ప్రభుత్వం తరపున బిడ్డు వేస్తామని ఆ ఫ్యాక్టరీని కొనుగోలు చేసి ప్రభుత్వ రంగంలోనే ఉంచుతామని కెసిఆర్ ప్రకటించినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి స్పందించక పోవడం పాలు అనుమానాలుకు తావిస్తుందని విశాఖ ఉక్కు గురించి ప్రస్తావించకపోవడం క్షమించరాని నేరం అవుతుందని నాగ జగదీష్ అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి జగన్నాటకము ఆపి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఢిల్లీ నగరానికి అన్ని రాజకీయ పక్షాలతో కమిటీని తీసుకువెళ్లి తన నిజాయితీని నిరూపించుకోవాలని నాగ జగదీష్ సవాల్ విసిరారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విశాఖ జిల్లా మంత్రిగా ఉన్న ఆంధ్రా కేఏ పాల్ అమర్నాథ్ విశాఖ ఉక్కు కర్మాగారం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తే సిగ్గు పడకుండా ఆ రాష్ట్రం స్పందించ లేదని చెప్పడం అమర్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఒకపక్క కేసీఆర్ మరో పక్క కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఒక రాష్ట్ర మంత్రిగా ఉన్న పరిశ్రమల మంత్రి సిగ్గుపడకుండా జుగుప్సాకరమైన ప్రకటనలు చేయడం ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా మాట్లాడడం అమర్నాథ్ నైజం అని ఇప్పటికైనా ఉత్తరాంధ్ర ప్రజల సమస్యలపై కళ్ళు తెరిచి వాస్తవాలు మాట్లాడితే ప్రజలు హర్షిస్తారని లేకపోతే ఇంటికి పంపడం ఖాయమని నారాయణ రావు నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ సభ్యులు దొడ్డి జగదీశ్వరరావు సాలాపు నాయుడు డీ వి వి అప్పారావు మల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ లో మంగళవారం జ్యోతిరావు పూలే చిత్రపటానికి సిఐటియు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మా జోతిబా గొప్ప సాంఘీక విప్లవకారుడు. హిందూ సమాజంలో శతాబ్దాలుగా నిస్సహాయులుగా పడి ఉన్నవారి కోసం జీవితమంతా శ్రమించిన త్యాగశీలి జోతిబా. అట్టడుగు వర్గాల ప్రజల గురించి, దీనదశలో ఉన్న రైతుల గురించి, కార్మికుల గురించి, నిస్సహాయస్థితిలో ఉన్న స్త్రీల గురించి ఆలోచించి వారి హక్కులకై పోరాడి వారికి స్వేచ్ఛ స్వతంత్రం కల్పించిన

మహనీయుడు జోతిబా.

ఆయన మామూలు బడిపిల్లలకు చదువు చెప్పిన ఉపాధ్యాయుడే కాదు. సమాజానికే చదువు చెప్పిన మహానుభావుడు. సత్యాగ్రహ మార్గాన్ని ఆచరణలో పెట్టిన మొదటి భారతీయుడు. సత్యం ఎంత కఠినమైనదో ఆయన కూడా అంత కఠినంగా, అచంచలంగానూ ఉండేవాడు.తన అనుచరులెవ్వరినీ అసత్యంతో రాజిపడనిచ్చేవాడు కాదు.

స్త్రీలు ,రైతులు, కార్మికులు ,శూద్రులు, అతిశూద్రులు వంటి వర్గాల గురించి వారి ఆర్థిక, సామాజిక పరిస్థితుల గురించి ఆలోచించ మహనీయుడని ఆయన సేవలను గని శెట్టి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుందరపు శ్రీనివాసరావు బలిరెడ్డి సూరి అప్పారావు సుందరపు కృష్ణ అప్పారావు మంగళ శ్రీను పి రాంబాబు జగప్పారావు హేమంతు తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి జీవిత విశేషాలు నించి ఒక జ్ఞాపకంది

(1-11-1897.....24-2-1980)

ఎందరో మహానుభావులు అందరికీ వందనములు!

దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి జీవితాన్నిమలుపు తిప్పిన ఓ చిన్న సంఘటన!

మనసున మల్లెల మాలలూగెనే అంటూ మధుర రాత్రులకు కొత్త అర్థాలు చెప్పినా ఏడ తానున్నాడో బావ అంటూ విరహ వేదనలోని వివిధ కోణాలు మనకు రుచి చూపించినా కుశలమా నీకూ కుశలమేనా అంటూ ఆలూ మగల మధ్యన ఉండాల్సిన అనురాగం గురించి కాబోయే దంపతులకు ప్రేమతో చెప్పినా తొందరపడి ఒక కోయిల చేత కాస్తంత ముందే కూయించినా అది ఒక్క దేవులపల్లి కృష్ణశాస్త్రి గారికే చెల్లింది..

సడి సేయకో గాలి సడి సేయ బోకే బడలి వొడిలో రాజు పవళించేనే అంటూ ప్రకృతి కాంతకు ప్రణమిల్లినా..

పగలయితే దొరవేరా రాతిరి నా రాజువిరా అంటూ రసరమ్యమైన పదాలతో రంజింప చేసినా పాలిచ్చే గోవులకూ పసుపూ కుంకం,పనిచేసే బసవడికీ పత్రీ పుష్పం సమర్పించి తెలుగు వారి లోగిళ్ళలో అక్షరాలతో అందాల సంక్రాంతి ముగ్గులు దిద్దించినా..

అది ఒక్క దేవులపల్లి కృష్ణశాస్త్రి గారికే చెల్లింది..

మందారంలా పూస్తే మంచిమొగుడొస్తాడని గన్నేరంలా పూస్తే కలవాడొస్తాడని సింధూరంలా పూస్తే చిట్టీ చేయంతా అందాల చందమామ అతడే దిగి వొస్తాడంటూ పెళ్ళికాని తెలుగమ్మాయిల కలలకు గోరింటాకు సొగసులద్దినా గోరింకా పెళ్లై పోతే ఏ వంకో వెళ్ళిపోతే గూడంతా గుబులై పోదా గుండెల్లో దిగులై పోదా అంటూ భగ్న ప్రేమికుల గుండెల్లో గుబులును నింపి వారి మనసుల్ని దిగులులో ముంచెత్తినా అసలు ఏం చేసినా ఏం రాసినా అది ఒక్క దేవులపల్లి కృష్ణశాస్త్రి గారికే చెల్లింది

ఇంకా చెప్పాలంటే అసలు తెలుగు భాషని గానీ తెలుగు వారిని కాని ఏమన్నా చేసుకునే హక్కు ఆయనకా పరమేశ్వరుడే ఇచ్చాడేమో. .

"జయ జయ జయ ప్రియభారత జనయిత్రీ దివ్య ధాత్రి" అంటూ తన అపారమైన దేశభక్తితో ఏకంగా భరత మాతనే పరవశింప చేసిన ఈ ధన్యజీవి తదనంతరం మన తెలుగు వారందరి కేర్ అఫ్ అడ్రెస్స్ గా మారారు.

మరి అంతటి కృష్ణ శాస్త్రి గారు తెలీని తెలుగు వారు ఎవరన్నా వున్నారంటే అది శాస్త్రి గారికి కాదు వారి సాటి తెలుగు వారమైన మనకే ఎంతో అవమానం.

ఎన్నిసార్లు విన్నా-ఎన్ని తరాల తర్వాత విన్నా-ఇప్పటికీ ఎంతో కొత్తగా అనిపించే ఎన్నో ఆణిముత్యాలను మన తెలుగు వారికందించిన ధన్య చరితులు దేవులపల్లి కృష్ణశాస్త్రి.

అటువంటి పరమ పుణ్యాత్ములైన శాస్త్రిగారు అదేమీ శాపమో గానీ వ్యక్తిగత జీవితంలో మాత్రం ఎనలేని విషాదాన్ని చవి చూసారు..

"నావలో తానుండి మము నట్టేట నడిపే రామచరణం త్రోవలో కారడవిలో తోత్తోడ నడిపే రామచరణం నావ అయితే రామచరణం త్రోవ అయితే రామచరణం మాకు చాలును వికుంట మందిర తోరణం శ్రీరామ చరణం.."

అంటూ మనకు తత్వ బోధన చేసిన కృష్ణ శాస్త్రి గారు కాన్సర్ తో తన మాట్లాడే శక్తిని పూర్తిగా కోల్పోయినా పెద్దగా బాధ పడలేదు గానీ తన కంటి వెలుగైన తన ముద్దుల గారాల పట్టి సీత అకాల మరణాన్నిమాత్రం జీర్ణించుకోలేక పోయారు.

కూతురిని కోల్పోయిన బాధ కృష్ణ శాస్త్రి గారిని మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా బాగా కుంగ తీసిందనే చెప్పాలి.

అదే సమయంలో ఆర్థిక సమస్యలు కూడా వారిని చుట్టు ముట్టి మరింత ఉక్కిరి బిక్కిరి చేసాయి.

"..ఈ గంగాకెంత గుబులు ఈ గాలికెంత దిగులు.. " అంటూ ప్రకృతిలోని ఎన్నిటి గురించో దిగులు పడ్డ శాస్త్రి గారు తన వ్యక్తిగత జీవితంలో మాత్రం చెప్పు కోలేని బాధలనుభవించారు.

సరిగ్గా ఆ సమయంలోనే మరపురాని ఓ చిన్న సంఘటన ఆ రోజుల్లో జరిగింది..

చిన్నదే అయినా ఆ తరవాతి కాలంలో ఈ మహత్తర సంఘటన వలన మనం కొన్ని మధురమైన పాటల్ని వినగాలిగాం.

తెలుగు చిత్ర పరిశ్రమలో బహుశా కొద్ది మందికి మాత్రమే తెలిసిన ఈ సంఘటన 1974-75 ప్రాంతంలో మదరాసు మహాపట్టణం లోని ప్రముఖ సంభాషణల రచయిత గొల్లపూడి మారుతీ రావు గారింట్లో జరిగింది.

మద్రాసు కేంద్రంగా తెలుగు చిత్ర పరిశ్రమ మూడు పువ్వులూ ఆరు కాయలుగా కళ కళ లాడుతుందే రొజులవి.

చిత్ర పరిశ్రమకు సంభందించిన చిన్నాపెద్దా అందరూ అప్పట్లో మద్రాసులోనే వుండేవారు..

గొల్లపూడి మారుతీరావు గారు కూడా మద్రాసులోనే వుండేవారు..

ఈ మహత్తరమైన సంఘటన జరిగిన రోజున పొద్దున్న పూట ఎప్పట్లాగే తన పనులు ముగించుకొని ఉదయం 8.30 గంటల సమయంలో మారుతీరావు గారు బయటి కెళ్ళటానికి సిద్ధమవుతుండగా ఒక ఫియట్ కారొచ్చి ఆయన ఇంటి ముందాగింది ..

".. పొద్దున్నేఎవరో మహానుభావులు.." అనుకుంటూ మారుతిరావు గారు కొద్దిగా ఆశ్చర్యంగా చూస్తూ నిలబడి పోయారు..

ఆయన్ని మరింత ఆశ్చర్యానికి గురి చేస్తూ కారు లోంచి మహా కవి దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు కిందకి దిగారు..

అంతటి మహనీయులు తన ఇంటికొచ్చారనే ఆనందంతో కాసేపు ఉబ్బితబ్బిబ్బయినా వెంటనే తేరుకొని మారుతీరావు గారు శాస్త్రి గారికి ఎదురెళ్లి సాదరంగా వారిని ఇంట్లోకి ఆహ్వానించారు..

కాఫీ ఫలహారాలు అవీ పూర్తయిం తరువాత శాస్త్రిగారు తన కేదో విషయం చెప్పాలనుకొని కూడా చెప్పటానికి సంశయిస్తున్నారని అర్థం అయ్యింది మారుతీరావు గారికి..

మెల్లిగా తను కూర్చున్న కుర్చీ లోంచి లేచి.. శాస్త్రి గారికి దగ్గరగా వచ్చి.. ముందు కొంగి..ఆయన మోకాళ్ళ మీద చేతులేసి.. ఆయన మొహంలోకి చూస్తూలోగొంతుకలో ఎంతోఆప్యాయంగా అడిగారు మారుతీరావు.

"మాస్టారూ మీరు నాతో ఏదో చెప్పాలనుకొని కూడా చెప్పలేక పోతున్నారు..నా దగ్గర కూడా సంశయిస్తే ఎట్లా చెప్పండి.. అంత మరీ పరాయి వాడినయి పోయానంటారా"

తానెంతో ఆరాధించే తన గురువు తన ముందు గూడా మొహమాట పడుతున్నారన్న అక్కసుతో కావాలనే కాస్త నిష్ఠూరాలాడుతూ మాట్లాడారు మారుతీరావు.

అప్పుడు జరిగిందండీ ఆ సంఘటన..

ఎంతటి వాడి చేత నైనా కంట తడి పెట్టించే ఒక విషాదకరమైన ఘటన మీరే చదవండి .తెలుస్తుంది.

శాస్త్రిగారికి ఆ రోజుల్లో స్వర పేటికకి కాన్సర్ సోకటం వలన గొంతు పూర్తిగా మూగ బోయింది.

అందుకని ఆయన ఎక్కడికెళ్ళినా ఒక పలకా బలపం చేతిలో పట్టుకొని వెళ్ళేవారు.

ఎవరికేం చెప్పదలుచుకున్నా ఆ పలక మీదనే రాసి చూపించేవారు.

మారుతీ రావు గారు తన దగ్గరికొచ్చి అలా అడగంగానే శాస్త్రి గారు ముందుగా ఒక పేలవ మయిన జీవం లేని నవ్వు నవ్వారు.

ఆ తరువాత తల వొంచుకొని పలక మీద చిన్నచిన్న అక్షరాలతో దాదాపు ఓ రెండు నిమిషాలపాటు చాలా పొందికగా ఏదో రాస్తూ ఉండిపోయారు.

ఆ తరువాత అదేంటో చదవమని పలక మారుతీ రావు గారి చేతి కిచ్చారు.

అందులో ఏముందో చదవటానికి మారుతీ రావు గారికి ముందొక పావు నిమిషం పట్టింది.

ఆ తరువాత అందులోని విషయాన్ని సంగ్రహించి జీర్ణించు కోవటానికింకో అర నిమిషం పట్టింది.

ఆ పైన లోపలి నుండి తన్నుకుంటూ వొస్తున్న దుంఖాన్ని ఆపుకోవటానికి మరో నిమిషం పట్టింది.

".. నాకుషస్సులు లేవు..ఉగాదులు లేవు.. " అంటూ తెలుగు సాహితీ లోకాన్నిఉర్రూతలూగించిన ఈ మహా మనీషి జీవితంలోంచి నిజంగానే ఉషస్సులూ ఉగాదులూ వెళ్లిపోయాయా అనుకుంటూ కాసేపలా మౌనంగా ఉండిపోయారు మారుతీ రావు.

ఏం సమాధానం చెప్పాలో వెంటనే అర్థం కాలేదు. అసలు అట్లాంటి విపత్కర పరిస్థితి ఒకటి తన జీవితంలో వొస్తుందని కూడా ఆయన ఏనాడు ఊహించలేదు.

అయినా వెంటనే తనను తాను తమాయించుకొని తలఎత్తి శాస్త్రిగారే వేపు కాసేపలా చూస్తూ ఉండి పోయారు..

"..పెరిగి విరిగితి విరిగి పెరిగితి కష్ట సుఖముల సార మెరిగితి పండుచున్నవి ఆశ లెన్నో ఎండి రాలగ పోగిలితిన్" అన్నంత దీనంగా వుంది అప్పటి కృష్ణ శాస్త్రి గారి ముఖస్థితి..

ఎప్పుడూ తళతళ లాడే జరీ అంచు వున్నపట్టు పంచెలో కనపడే శాస్త్రి గారు ఆ సమయంలో కేవలం ఒక మామూలు ముతక పంచెలో కనపడ్డారు.

చాలా బేలగా మారుతీరావు గారి వేపు చూస్తున్నారు.

దుఃఖాన్ని దిగమింగుకొని మారుతీరావు గారు మళ్ళీ పలక వేపు చూసారు.

"మారుతీ రావూనా పరిస్థితులేమి బాగా లేవయ్యా చాలా ఇబ్బందుల్లో వున్నాను ఓ ఇరవై వేలు అర్జెంటుగా కావాలి అందుకని నా కారు అమ్మేద్దామనుకుంటున్నాను.

నీ ఎరకలో ఎవరన్నా స్తితిమంతులుంటే చెప్పు అమ్మేద్దాం నాకు తెలుసు నువ్వు చాలా బిజిగా ఉంటావని కానీ తప్పలేదు.. అందుకే పొద్దున్నే వచ్చినిన్ను ఇబ్బంది పెట్టాల్సోచ్చింది.

నా కోసం ఈ పని చేసి పెట్టవయ్యా మారుతీ రావు గొప్పసాయం చేసిన వాడివవుతావు."

తన కనురెప్పలు వాలిస్తే ఎక్కడ తన కంట్లో నీళ్ళు జారిపడి మాస్టారిని మరింత బాధ పెడతాయో అని తనను తాను సంభాళించుకుంటూ మారుతీ రావు గారు శాస్త్రి గారి మొహంలోకి కాసేపలా తదేకంగా చూస్తూ ఉండిపోయారు.

ఆ తరువాత మెల్లిగా లేచి వెళ్ళి శాస్త్రిగారి కాళ్ళ దగ్గర కూర్చొని

"..మాస్టారు మీ పరిస్థితి నాకర్థమయ్యిందండీ..కాని కారు గూడా లేకుండా ఈ మహ పట్టణం లో ఏమవస్థలు పడతారు చెప్పండి మీరు అన్యధా భావించనంటే ఒక్క మాట చెప్పమంటారా.." అంటూ ఆయన మొహంలోకి చూస్తూ ఆయన అనుమతి కోసమన్నట్టుగా ఆగారు మారుతీరావు.

అదే పేలవమయిన నవ్వుతో చెప్పూ అన్నట్టుగా తలాడించారు శాస్త్రి.

"..ఆ ఇరవై వేలు నేను సర్దుబాటు చేస్తాను ఆహ్ అప్పుగానే లెండి మీకు వీలు చిక్కినపుడు ఇద్దురు గాని నాకేమంత తొందరా లేదు అవసరమూ లేదు. దయచేసి నా మాట కాదనకండి"

వెంటనే తల వొంచుకొని శాస్త్రిగారు మళ్ళీ పలక మీద ఏదో రాసి మారుతీరావు గారికి చూపించారు.

"..నా వల్ల నువ్వు ఇబ్బంది పడటం నాకిష్టం లేదయ్యా.."..ఇదీ శాస్త్రిగారు రాసింది..

"అయ్యా నాకేమి ఇబ్బంది లేదండి తండ్రి లాంటి వారు మీరు ఇబ్బందుల్లో వుంటే చూస్తూ వూరుకోమంటారా చెప్పండి అయినా దేవుడి దయ వలన నా పరిస్థితి బానే వుంది లెండి ఇంక మీరు దయ చేసి నా మాట కాదనకండి"

దానికి శాస్త్రిగారు ముందు కాస్త పేలవంగా నవ్వినా ఆ తరువాత కష్టాల నెన్నిటినో కడుపులో దాచుకొని తన పిల్లల కోసం ఒక నాన్న నవ్వే ప్రేమ పూరితమైన చిరు నవ్వు నవ్వారు..

దాన్నే అంగీకార సూచకంగా భావించి మారుతీరావు గారన్నారు.

"..మాస్టారూ..ప్రస్తుతానికి అంత డబ్బు ఇంట్లో లేదు బ్యాంకు నుండి తీసుకురావాలి..సాయంత్రం కల్లా తెప్పించి పెడతాను పర్వాలేదు కదా "

".. ఏమీ పర్వాలేదు " అన్నట్టుగా తలూపారు శాస్త్రి.

ఆ తర్వాత ఇంక బయలుదేరుతాను అన్నట్టుగా లేచి నిలబడ్డారు.

వారిని సాగనంపటం కోసం గేటు దాకా వచ్చి కార్ డోర్ తీసి నిలబడ్డారు మారుతీరావు.

కారెక్కుతుండగా ఆగి మళ్ళీ తన చేతిలో పలక మీద ఏదో రాసి మారుతీరావు గారికి చూపించారు శాస్త్రి.

"..డబ్బులు తీసుకోవటానికి సాయంత్రం నన్ను ఎన్నింటికి రమ్మంటావ్.."..ఇదీ దాని సారాంశం.

గుండె పగిలినట్టుగా అనిపించింది మారుతీ రావుకి. కొద్దిగా నొచ్చుకున్నట్టుగా అన్నారు..

"..అయ్యా డబ్బులు తీసుకోవటం కోసం మిమ్మల్నిమళ్ళీ మా ఇంటికి రప్పించి పాపం మూట గట్టు కోమంటారా చెప్పండి మీకా శ్రమ అక్కర్లేదు లెండి. సాయంత్రం నేనే డబ్బు తీసుకొని మీ ఇంటికి వస్తాను సరేనా "

"..సరే అట్లాగే రావయ్యా వచ్చి భోంచేసి వెళ్ళదు గాని'" అని మళ్ళీ పలక మీద రాసి మారుతీరావు గారికి చూపించి కారేక్కారు శాస్త్రిగారు..

వారి సంస్కారానికి ఓ నమస్కారం చేసి వారిని సాగ నంపారు మారుతీ రావు.

అన్నట్టుగానే ఆ సాయంత్రం 7.30 గంటల ప్రాంతంలో డబ్బు తీసుకుని శాస్త్రి గారింటికి వెళ్ళారు మారుతీ రావు.

వారికి డబ్బులందించి భోజనాలు చేసి బయలు దేరే ముందు శాస్త్రి గారితో అన్నారు మారుతీ రావు.

"..మాస్టారు మరీ చనువు తీసుకుంటున్నాననునుకోకపోతే ఓ మాట అడగచ్చుంటారా.." అడుగు అన్నట్టుగా తలూపారు శాస్త్రి.

"..వీలయితే మళ్ళీ పాటలు రాస్తారా. నవతా వాళ్ళేదో కొత్త సినిమా తీస్తున్నారుట దాంట్లో ఏదో తెలుగు భాషకు సంబంధించి ఒక పాట పెడదా మనుకుంటున్నారట..మిమ్మల్ని అడిగే ధైర్యం లేక నన్నడిగారు.. కనుక్కొని చెబుతానన్నాను మళ్ళీ పాటలు రాయకూడదూ..మీకూ కాస్త వ్యాపకంగా వుంటుందీ..ఏదో వేన్నీళ్ళకు చన్నీళ్ళ మాదిరి నాలుగు రాళ్ళూ వస్తాయి ఏం చెప్పమంటారు"

"..సరే కానీవయ్యా.. నీ మాటెందుకు కాదనాలి.."..పలక మీద రాసి చూపించారు శాస్త్రి.

ఆ తర్వాత కొన్నాళ్ళకు నవతా వారి సినిమా సాంగ్ రికార్డింగ్ AVM స్టుడియో లో ప్రారంభ మయ్యింది.

ఆ రోజక్కడ రికార్డింగ్ లో సంగీత దర్శకులు జి కే వెంకటేష్ గారు,కృష్ణశాస్త్రి గారూ,ప్రముఖ గాయని సుశీల వంటి మరి కొంతమంది ప్రముఖులు కూడా వున్నారు.

అందరూ కూడా శాస్త్రిగారు రావటంతో చాల సంతోషంగా వున్నారు.

ముందుగా శాస్త్రిగారి పాటతో రికార్డింగ్ మొదలయ్యింది..

మధ్యలో శాస్త్రి గారు రాసిన చరణంలో ఎక్కడో ఒక చిన్న డౌట్ వచ్చి జి కే వెంకటేష్ గారు శాస్త్రి గారి దగ్గర కొచ్చి ఏదో చెవిటి వాళ్ళతో మాట్లాడుతున్నట్టుగా చాలా పెద్ద గొంతుతో అడిగారు

"అయ్యా మీరిక్కడేదో రాసారు గాని మీటర్ ప్రాబ్లం వచ్చేలా ఉంది ఈ పద మేమన్నా కొంచెం మార్చ గల రేమో చూస్తారా " అని దానికి సమాధానంగా శాస్త్రిగారు తన పలక మీద ఇలా రాసారు..

".. దానికేం భాగ్యం..తప్పకుండా మారుస్తాను.. కానీ ఒక చిన్న విషయం నేను మాట్లాడలేను గాని నా చెవులు బాగానే పని చేస్తున్నాయి గమనించ గలరని మనవి "..

అది చదివి జి కే వెంకటేష్ గారితో సహా అక్కడున్న పెద్దలందరూ శాస్త్రి గారి సెన్స్ అఫ్ హ్యూమర్ కి హాయిగా నవ్వేశారు.

ఆ తర్వాత శాస్త్రిగారి పాటతో సహా ఆ సినిమాలోని అన్ని పాటల రికార్డింగ్ పూర్తయిపోయాయి..

సినిమా కూడా షూటింగ్ ముగించుకొని విడుదలై పెద్ద హిట్ అయ్యింది..

ఆ సినిమా కోసం శాస్త్రిగారు రాసిన పాట ఇప్పటికీ మన తెలుగు రాష్ట్రంలో ఏదో మూల వినపడుతూనే ఉంది ..

ఆ పాటే అమెరికా అమ్మాయి లోని "పాడనా తెలుగు పాట పరవశమై మీ ఎదుట మీ పాట.."

ఉపసంహారం ఆ తర్వాత కృష్ణశాస్త్రి గారు మరికొన్ని మంచి పాటలు మనకందించారు.

వాటిల్లో ముఖ్యంగా చెప్పుకోవాల్సినవి "..ఆరనీకుమా ఈ దీపం కార్తీక దీపం..",(కార్తీక దీపం) ".. గొరింటా పూసింది కొమ్మా లేకుండా",(గోరింటాకు)

"..ఈ గంగకెంత దిగులు ఈ గాలి కెంత గుబులు..",(శ్రీరామ పట్టాభిషేకం)

"..ఆకులో ఆకునై పూవు లో పూవునై.." (మేఘసందేశం)

మొదలైనవి ఆ తరువాత వయోభారం వలన శాస్త్రిగారు పాటలు రాయటం పూర్తిగా తగ్గించేసారు..

"..నారాయణ నారాయణ అల్లా అల్లా నారాయణ మూర్తి నీ పిల్లల మేమెల్లా.." అంటూ పరబ్రహ్మ ఒక్కడే అని ఎంతో సున్నితంగా లోకానికి చాటి చెప్పిన విశ్వకవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి.

తన కవితామృతం తో తెలుగు శ్రోతల్నిఅమరుల్నిచేసినా తాను మాత్రం నింపాదిగా మనదరినీ వదిలేసి "..నీ పదములే చాలూ రామా నీ పద ధూళియే పదివేలూ .." అంటూ ఫిబ్రవరి 24,1980 నాడు తన శ్రీరాముడి పాద ధూళిని వెతుక్కుంటూ వేరే లోకాల వేపు సాగిపోయారు..

ముక్తాయింపు

"అంత లజ్జా విషాద దురంత భార సహనమున కోర్వలేని ఈ పాడు బ్రతుకు మూగవోయిన నా గళమ్మునను గూడ నిదుర వోయిన సెలయేటి రొదలు గలవు ఇక నేమాయె " ంకృష్ణపక్షం. జాతీయగీతం అనిపించే 'జయ జయ ప్రియభారత జనయిత్రి' రచయిత గానేకాక ఎన్నో సినీ లలితగీతాలను మనకందించిన శ్రీ దేవులపల్లి వారిగురించిన ఈ వ్యాసం చాల చాల బాగుంది. చదివి సంతోషిస్తారు అనుకుంటాను.

రంజాన్ మాసం సందర్భంగా పేద మహిళలకు డాక్టర్. జహీర్ అహ్మద్ చీరల పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రంజాన్ పండుగ సందర్భంగా డాక్టర్ C.M.A జహీర్ అహ్మద్, శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం కూడా డాక్టర్ గారు పేద మహిళలకు, వృద్ధులకు రంజాన్ తోఫా చీరలు పంచడం జరుగుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ ఎవరికి అయితే అవకాశం ఉంటుందో, వారు ప్రతి సంవత్సరం తమ సంపాదనలో 2 1/2% దానం చేయాలి. ఆ ధర్మం ప్రకారం ప్రతి రంజాన్ మాసంలో ప్రతి సంవత్సరం కూడా అన్ని ప్రాంతాల్లోని పేద ప్రజలకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సభ్యులు మక్సుద్ అహ్మద్ గారు, వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు గారు, సంస్థ గౌరవ సభ్యులు బండారు గజపతి స్వామి, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన శ్రీకాకుళం జిల్లాలో మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు కరణ చేయొద్దు అంటూనే.. ఆ ప్లాంట్ ను కొంటాం అని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. ప్లాంటును ప్రైవేటీకరించద్దని చెబుతూనే, తాము కొనుగోలు చేస్తామని చెపుతున్నారంటే, ఈ ప్లాంట్ ను అమ్మేయమని కేంద్రాన్ని పరోక్షంగా ఉసిగొలుపుతున్నట్టు ఉందని అమర్నాథ్ అన్నారు. విశాఖ ప్రజల సెంటిమెంట్ గా నిలిచిన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించ వద్దని పదేపదే జగన్మోహన్ రెడ్డి కేంద్రానికి సూచిస్తూ వచ్చారని అమర్నాథ్ తెలిపారు. స్టీల్ ప్లాంట్ కు అప్పులు ఉంటే వాటిని ఏ విధంగా అధిగమించాలో ఆలోచించాలి తప్ప ప్లాంటును ప్రైవేటీకరించాలన్న ఆలోచన సరికాదని అని చెప్పారు. స్టీల్ ప్లాంట్ విషయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్థరహితమైన వ్యాఖ్యలు ఇప్పటికైనా మానుకోవాలని అమర్నాథ్ సూచించారు.

నీట్ పరీక్షకు ఈ నెల 11 నుంచి 13 వరకు గడువు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశవ్యాప్తంగా నీట్ ఏప్రిల్ 6 తో ముగిసిన దరఖాస్తుల గడువు అభ్యర్థుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ఎన్టీఏ ఈ నెల 11 నుంచి 13 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం నీట్ దరఖాస్తులకు తుది గడువు పొడిగింపు జాతీయ స్థాయిలో వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ పరీక్షకు దరఖాస్తుల తుది గడువును మూడ్రోజులు పెంచారు. వాస్తవానికి నీట్ దరఖాస్తులకు గడువు ఏప్రిల్ 6 తోనే ముగిసింది.

అయితే, పలు సమస్యల వల్ల సకాలంలో దరఖాస్తు చేయలేకపోయామని అభ్యర్థులు చేసిన విజ్ఞప్తిని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పరిగణనలోకి తీసుకుంది. ఏప్రిల్ 11 నుంచి 13వ తేదీ వరకు నీట్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్టీఏ ప్రకటించింది.

ఏప్రిల్ 13వ తేదీ రాత్రి 11.30 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, రాత్రి 11.59 గంటల వరకు ఫీజు చెల్లింపులు చేసుకోవచ్చని వెల్లడించింది. అటు, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు తమ అప్లికేషన్లలో పొరపాట్లను సవరించుకునేందుకు ఎన్టీఏ తాజాగా కరెక్షన్ విండోను అందుబాటులోకి తీసుకువచ్చింది.

నీట్... ఇలా...

దేశవ్యాప్తంగా మే 7 న నీట్ పరీక్ష...

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు పరీక్ష

మొత్తం 13 భాషల్లో నీట్

తెలుగులోనూ నీట్ రాసే వెసులుబాటు

పెన్ను, పేపర్ విధానంలో పరీక్ష

ఎన్టీఏ వెబ్ సైట్ లో హాల్ టికెట్లు, పరీక్ష కేంద్రాల సమాచారం.

మొత్తం 499 నగరాలు, పట్టణాల్లో నీట్ పరీక్ష నిర్వహణ

ఎంబీబీఎస్ , డెంటల్ కోర్సు, ఆయుర్వేదం, యునాని, హెూమియోపతి, ఆయుష్‌లోని వెజిటేరి కోర్సులు,) అగ్రికల్చర్, హార్టికల్చర్, ఫిషరీస్ కమ్యూనిటీ సైన్స్, పారామెడికల్ మరియు నర్సింగ్ కోర్సులకు బీఎస్‌సి అల్లైడ్ కొర్స్, ఫోజీయోతెరఫి ఇంజనీరింగ్ కొర్స్ అడ్మిషన్లు జరుగుతున్నాయి.

పాతకోట గ్రామంలో ఘనంగామహాత్మా జ్యోతిరావు పూలే 196వ జన్మదిన వేడుకలు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అనంతగిరి మండలం న్యూస్ తేదీ 11.04.2023న అనంతగిరి పంచాయతీ పాతకోట గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే196వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి లిఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ శ్రీమతి పాచి పెంట శాంత కుమారిలి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. బడుగు. బలహీన. వర్గాల వారి కోసం అగ్రవర్ణాల నుండి అంటారా నీ తనం కుల వ్యవస్థ నిర్మూలన పోరాటానికి ముందు అడుగు వేసి సమసమాజ స్థాపన స్త్రీల పట్ల గౌరవం విద్యకు కృషి చేసిన మహానుభావుడు.బానిస సంకెళ్ళకు పోరాటం కొనసాగించిన సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన జ్యోతీరావు గోవిందరావ్ పులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించారని ఆయన భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని తెలిపారు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించడంతోపాటు వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని సమాజానికి ఆయన చేసిన సేవలను గ్రామస్తులకు వివరించారు. అందరూ కూడా మహాత్మా జ్యోతిరావు పూలే బాటలో మంచి మార్గంలో నడవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎస్టీ విభాగం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిసరి లక్ష్మణరావు.మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి వరలక్ష్మి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ప్రధాని కృపాకర్ రావు, చిట్టం నాయక్ గాసి, దాసు, సింహాద్రి తో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో జ్యోతీరావు పూలేకి ఘన నివాళులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో ఈరోజు ఉదయం తెలుగుదేశం పార్టీ జిల్లా బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ పూలే గొప్ప సంఘసంస్కర్తని ఆ రోజుల్లో అణిచివేతకు గురైన దళిత బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు ఆత్మశార్యం కలిగించి వారి హక్కులు కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన గొప్ప సంస్కర్త గోవిందరావు పూలే అని అన్నారు. సామాజిక తత్వవేత్తగా సంఘ సేవకుడుగా పూలే భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం అణగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణరావు కుప్పిలి జగన్ బోడి వెంకట్రావు చదరం శివ అప్పారావు డి వి వి అప్పారావు దొడ్డి జగదీష్ మల్ల గణేష్ సురే సతీష్ సాలాపు నాయుడు కేబుల్ రమేష్ వానపల్లి కోటేశ్వరరావు షేక్ రియాజ్ బుద్ధ విశ్వనాథం పొలిమేర నాయుడు దూలం ప్రసాద్ బుద్ధ లక్ష్మీ అప్పారావు మల్ల శివన్నారాయణ సూరిశెట్టి నూక శివ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ నేతల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సంఘ సంస్కర్తమహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు గవరపాలెం పరమేశ్వరి పార్కు వద్ద బీసీ నాయకులు కేఎం నాయుడు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగినవి.ఈ కార్యక్రమంలో ఓ బి సి సంక్షేమ సంఘము. రాష్ట్ర కన్వినర్.ఆడారి కుమార్ స్వామి, బిసి హక్కుల సాధన సమితి.. జిల్లా అధ్యక్షులు కె ఎం నాయుడు, ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ హ్యూమన్ రైట్స్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోరిబిల్లీ పరమేశ్వర జగ్గన్నాధరావు (పరి) బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు వేగి త్రినాధ్, సోమశేఖర్ పట్నాయక్, పిల్లారజు, విల్లూరి వీర సంతోషకుమార్,బంగారు రాజు, దిమ్మిలి నాగభూశానము, వనము చిరంజీవి,మొల్లిటి లక్ష్మినారాయణ, ,బోను రాజేష్,పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే అందరికీ గురువే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్రీన్ పార్కు ఎదురుగా ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి 196 జయంతి సందర్భంగా కృష్ణాజిల్లా కలెక్టర్ రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొని పూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. ఆయన జయంతి సందర్భంగా పూలమాల లు వేసి అనంతరం డాక్టర్ ఎం.సురేష్ మీనన్ మాట్లాడుతూ ఈదేశం లో మొట్టమొదటి మహాత్ములు ఎవరైనా ఉన్నారంటే అది జ్యోతిరావుపూలే మాత్రమేనని అటువంటి మహనీయుడు మహిళల పక్షాన 1848 పూణే లో మహిళా పాటశాల ను, వితంతువులకు ఒక గృహాన్ని ఏర్పాటు చేసి చిన్న తనం లో వివాహం చేసుకున్న తన భార్య సావిత్రిబాయి పూలే ను చదివించి మొట్టమొదటి ఉపాధ్యాయురాలు ని చేసి న సంఘ సంస్కర్త ,సమాజం లో సమసమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడి ప్రతి మండల కేంద్రం లో పూలే మరియు మహనీయుల విగ్రహాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని జయంతి,వర్ధంతి కార్యక్రమాలే కాకుండా వారి ఆశయాల కోసం ప్రజాప్రతినిధులు పని చేయాలని హితవు పలికారు.

జ్యోతీరావ్ పులే జీవిత చరిత్ర

అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే.

భారత ప్రథమ సామాజికతత్వవేత్త

ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు. 1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించాడు. ఈ తరహాలో ఒక భారతీయ హిందువు ఒక సంస్థను ప్రారంభించడం అదే మొదటిసారి. 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు. 1869లో "పౌరోహిత్యం యొక్క బండారం" పుస్తక రచన చేశాడు. 1877లో సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించాడు. 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలసి రెట్కతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడు. 1873లో 'గులాంగిరి' (బానిసత్వం) పుస్తకం ప్రచురించాడు.

దీనిలో బ్రాహ్మణీయ అమానుష సూత్రాలను, శూద్రులు-అతి శూద్రులపై బ్రాహ్మణుల క్రూర వైఖరిని పూలే తులనాత్మకంగా పరిశీలించాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు. 1883లో కల్టివేటర్స్ విప్‌కార్డ్ (సేద్యగాడి చెర్నకోల) పుస్తక రచన పూర్తిచేశాడు. ఏప్రిల్‌లో బొంబాయిలో జరిగిన ఒక సమావేశంలో పుస్తకాన్ని వినిపించాడు. 1885లో సత్యసారాంశం ప్రచురించాడు. ఇదే సమయంలో ప్రచురితమైన తన 'హెచ్చరిక' (వార్నింగ్) బుక్‌లెట్‌లో ప్రార్థనా సమాజం, బ్రహ్మసమాజం తదితర బ్రాహ్మణీయ సంస్థలమీద తీవ్ర విమర్శలు చేశాడు. 1891లో పూలే రచించిన 'సార్వజనిక్ సత్యధర్మ పుస్తకం' ఆయన మరణాంతరం ప్రచురితమైంది. ఇందులో చాతుర్వర్ణ వ్యవస్థను దుయ్యబట్టాడు. మద్యపానాన్ని వ్యతిరేకించి, 1888లో మున్సిపాలిటీ అధ్యక్షునికి మద్యం షాపులను మూసి వేయవలసిందిగా ఉత్తరం వ్రాశాడు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల సార్వజనిక్ సత్యధర్మ పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించాడు.

ప్రతి ఒక్కరికి సమాన స్వేచ్ఛ హక్కును తీర్మానించాడు. సత్యశోధక సమాజం తరపున ప్రారంభించిన 'దీనబంధు' వారపత్రికలో రెట్కతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవాడు. శెత్కర్యాచ అస్సోడ్ (కల్టివేటర్స్ విప్‌కార్డ్) పుస్తకం సామాజిక ప్రాముఖ్యం గలది. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనికుడు పూలే. దుర్మార్గమైన కులవ్యవస్థ సమూలంగా నిర్మూలన కావాలని ఆయన కోరుకున్నాడు. ఆయన ఆలోచనలకి, విశ్లేషణకి 'గులాంగిరి' అద్దం పడుతుంది. మనుషుల చుట్టూ బ్రాహ్మణులు చుట్టిన దాస్యపు సంకెళ్ళ నుండి వాళ్ళు విముక్తికావడం, తోటి శూద్రుల నిజపరిస్థితిని బహిర్గతం చేయడం, ఇవి ఏకాస్త విద్యనెట్కనా నేర్చిన శూద్రసహోదరుల కర్తవ్యాలు. ప్రతిగ్రామంలోనూ శూద్రులకు పాఠశాలలు కావాలి. కానీ వాటిలో బ్రాహ్మణ ఉపాధ్యాయులు మాత్రం వద్దన్నాడు.

సమన్యాయ సత్యశోధకుడు

భారతదేశంలోని శూద్రాతి శూద్రులు (దళిత బహుజన, ఆదివాసీ గిరిజన, ముస్లిం మైనార్టీలు) బ్రాహ్మణీయ కుల వ్యవస్థలో బానిసలుగా ఉన్నారనీ, వీరు అమెరికాలోని నల్లజాతి బానిసల్లాగా ఉన్నారని చెప్పిన మొట్టమొదటి వ్యక్తి పూలే. అందుకే బ్రాహ్మణీయ కుల వ్యవస్థలోని బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడడమొక్కటే మన ముందున్న ప్రథమ కర్తవ్యంగా పూలే ప్రకటించారు.

బడుగులు బానిసలుగా ఉండడానికి బ్రాహ్మణీయ దోపిడీ, అణచివేత, వివక్షలను అర్థం చేసుకోకపోవడం, అందుకు చదువు లేకపోవడమే మూలమని పూలే గ్రహించాడు. 1834-38 కాలంలో పూలే మరాఠీ పాఠశాలలో చేరి విద్యాభ్యాసం ప్రారంభించారు. శూద్రులు, అగ్రవర్ణాలకు సేవలు చేయాలేగానీ విద్య నేర్చుకోకూడదని బ్రాహ్మణులు ఆయన తండ్రి గోవిందరావును బెదిరించి పూలే చదువు (బడి) మానిపించారు. బ్రాహ్మణుల కుటిలోపాయాల్ని గ్రహించిన పూలే తన తండ్రి స్నేహితులైన ముస్లిం, క్రిస్టియన్ మతస్థులైన వారి ద్వారా లహుజీబువామాంగ్ వద్ద క్రిస్టియన్ మిషనరీ (ఇంగ్లీష్) పాఠశాలలో మళ్లీ విద్యాభ్యాసం ప్రారంభించి బ్రాహ్మణ విద్యార్థుల కన్నా ప్రతిభావంతుడయ్యాడు.

తరగతి గదిలో స్నేహం ఏర్పడ్డ ఓ బ్రాహ్మణ విద్యార్థి పూలేను తన వివాహానికి ఆహ్వానిస్తాడు. ఆ వివాహానికి హాజరైన పూలేను బ్రాహ్మణులు, తోటమాలి కులస్తుడని తెలుసుకొని బ్రాహ్మణులతో పెళ్ళిలో సమానంగా నడవడమా? అంటూ, శూద్రుడంటూ పూలే ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తారు. అలా అవమానించిన బ్రాహ్మణుల దోపిడీ, అణిచివేతల్ని బహిర్గతపర్చాలని కంకణం కట్టుకొని 1848లో పుణేలో మొట్టమొదటగా దళిత (అస్పృశ్యులకు) బాలికలకు పాఠశాల నెలకొల్పారు. ఆ తదనంతరం 1851లో మరో రెండు పాఠశాలల్ని నెలకొల్పారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు. ఇలా బ్రాహ్మణ వ్యతిరేకతతో శూద్ర వర్గంలోని అతిశూద్రులకు విద్యావ్యాప్తి చేయడంతో బెంబేలెత్తిన బ్రాహ్మణులు 1849లో పూలేను ఆయన తండ్రి చేత కుటుంబం నుంచి బహిష్కరింపజేశారు. అయినా పూలే కలత చెందక మొక్కవోని ధైర్యంతో, పట్టుదలతో మరింత ముందుకు పోయాడు. జీవిత భాగస్వామి సావిత్రీభాయి సహకారంతో బ్రాహ్మణ వ్యతిరేక సాంస్కృతిక పోరాటాల్ని నిర్మించారు పూలే.

పూలే కేవలం శూద్ర వర్ణాల్లో అణిచివేతకు గురౌతున్న కులాల ప్రజల పక్షాన పోరాడటమే కాకుండా, అగ్రవర్ణ వితంతువుల పునర్వివాహానికి గొప్ప కృషి చేశారు. 1873లో 'గులాంగిరి', 'సేద్యగాని చర్మకోల' అనే గ్రంథాల్ని రచించారు. 'దీనబంధు' అనే పత్రికను స్థాపించి పురోహితులు చేసే దోపిడీలపై ప్రచారం చేశారు. భావజాల ప్రచారాన్ని కార్యాచరణగా మార్చడానికి 1870లో 'సార్వజనిక్ సభ', 1873 సెప్టెంబరు 24న 'సత్యశోధక సమాజం సంస్థ'ను స్థాపించారు. దీనికన్నా ముందు బ్రిటిష్ వలస వాదులకు '1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. సామ్రాజ్యవాద కోణంలోనైతే ఇది మనకు వ్యతిరేకమైనది. భారతదేశంలో కులం కోణంలో చూస్తే అస్పృశ్యులు వేల సంవత్సరాలుగా విద్యకు, విజ్ఞానానికి దూరం చేయబడుతున్నారు కనుక అనుకూలమైనది. 1873-75 సంవత్సరాలలో బ్రాహ్మణ పురోహితులు లేకుండా జూన్నార్ పరిసర ప్రాంతాల్లో సుమారు 40 గ్రామాల్లో పెళ్ళిళ్లు నిర్వహించి, ప్రత్యామ్నాయ వివాహ సంస్కృతికి బీజం వేసారు.

బ్రాహ్మణీయ కుల వ్యవస్థ వ్యతిరేక కార్యక్రమాలే కాకుండా బ్రిటీష్ వలసవాదులకు వ్యతిరేకంగానూ, శూద్ర వర్గంలోని రైతాంగంపై బ్రాహ్మణ-వైశ్య (బాట్‌జీ-షేట్‌జీ) ల వడ్డీ దోపిడీ, శ్రమ దోపిడీల రూపాల్ని, వారి బండారాన్ని బయటపెట్టారు. అంతేకాదు, తను ఏర్పాటు చేసిన సత్యశోధక సమాజ్ సంస్థ సారథ్యంలో తన సహచరుడు ఎన్.ఎమ్.లోఖండేతో బొంబాయి నూలు మిల్లులలోని శూద్రాతిశూద్ర కార్మికుల హక్కుల కోసం, 12 గంటల పనిదినం, ఆదివారం సెలవుకై ట్రేడ్ యూనియన్‌ను నెలకొల్పి పోరాటాలు చేశారు. పూలేకి కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి.

జ్యోతిరావ్ పూలేపై వచ్చిన వ్యాసాలు

గాంధీజీ కంటే ముందే మహాత్మునిగా జన నీరాజనాలందుకున్న జోతీరావు పూలే దంపతులు నివసించిన భవనం నేటికీ పుణేలో నిలిచి ఉంది. ఆ భవనంలోని హాలులో పూలే, సావిత్రిబాయి పూలే, సాహు మహరాజ్‌ల సరసన మరో నిలువెత్తు చిత్రపటం కనబడుతుంది. ఆయన పూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడువాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ . నైజాం సంస్థానంలో న్యాయమూర్తి పదవిని కాదనుకొని తండ్రిలా భవన నిర్మాణవృత్తిని చేపట్టారు. పుణే, ముంబైలలో సామాజిక ఉద్యమకారునిగా సుప్రసిద్ధులైన ఆయన పుణే మునిసిపాలిటీకి ఎన్నికై, 12 ఏళ్ళు ప్రజాప్రతినిధిగా పనిచేశారు. కారాడీ లింగువంటి సహచరుడు దొరకడం పూలే అదృష్టమని చరిత్రకారులు అంటారు. వెంకయ్య పూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింపజేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగువారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి.

అందులో బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం.బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే.

వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్పవిద్యావంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. ఆయన రచించిన 'ఈశ్వరునికి ప్రార్థన'ను మరాఠీలోని తొలి వ్యంగ్యరచన గా గుర్తించాలని సాహిత్య చరిత్రకారులు కోరుతున్నారు. పూలే ప్రసిద్ధ గ్రంథం 'గులాంగిరి'ని ఆయనే ప్రచురించారు.

వెంకయ్య కుటుంబ సభ్యులు సావిత్రీబాయి జీవిత చరిత్రను కూర్చి, మూడుమార్లు ప్రచురించారు. సాహు మహారాజ్‌కు ఆంతరంగిక సలహాదారుగా పనిచేసిన భాస్కర్‌రావ్ జాదవ్, రామయ్య తీర్చిదిద్దిన ఆణిముత్యాలలో ఒకరు మాత్రమే. జాదవ్ సత్యశోధక ఉద్యమ నాయకునిగా అన్ని వర్గాల గుర్తింపును పొందారు. పూలే ఆలోచనల వ్యాప్తికి, కార్మిక సమస్యలను వెలుగులోకి తేవడానికి కృషిచేసిన 'దీనబంధు' పత్రికకు ఆయనే వెన్నెముకై నిలిచారు. పూలేకు అడుగడుగుడునా అండదండగా నిలిచి, ఆయన తర్వాత కూడా సత్యశోధక సమాజ ఉద్యమాన్ని కొనసాగించిన వారిలో తెలుగువారి పాత్ర అద్వితీయమైనది.

భావనపాడు పోర్టుకు 19వ తేదీన సీఎం శంకుస్థాపన : అమర్ నాథ్

శ్రీకాకుళం: రాష్ట్రంలో మరొక చారిత్రాత్మక ఘట్టానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అంకురార్పణ చేయబోతోంది. వెనకబడిన ప్రాంతంగా ముద్ర పడిన శ్రీకాకుళం జిల్లాకు మహర్దశ పట్టనుంది. చాలాకాలంగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న భావనపాడు పోర్టు నిర్మాణానికి సుముహూర్తం నిర్ణయమైంది. ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావనపాడు పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస తదితరులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సుమారు 3000 కోట్ల రూపాయలతో 230 ఎకరాలలో పోర్టు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. పోర్టు నిర్మాణానికి కావలసిన భూమిని సేకరించి సిద్ధంగా ఉంచామని తెలియజేశారు. రాష్ట్రంలో విశాఖపట్నం పోర్ట్ తర్వాత భావనపాడు పోర్టుకు అంత ప్రాధాన్యత లభించనుందని చెప్పారు. రాష్ట్రంలో నాలుగు పోర్టుల నిర్మాణాన్ని చేపడుతున్నామని ఇందులో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్తో ఒక పోర్టు నిర్మాణం జరుగుతోందని ఆయన చెప్పారు. భావనపాడు పోర్టు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన చెప్పారు. ఈ పోర్టు వలన శ్రీకాకుళం పోర్టు సిటీగా మారబోతుంది అని కూడా అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఈ పోర్టుకు ఎటువంటి అనుమతులు రాకుండానే శంకుస్థాపన చేసిందని , అయితే తమ ప్రభుత్వం ఈ పోర్టు నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులను సిద్ధం చేసిన తర్వాతే శంకుస్థాపన చేస్తోందని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. ఈ పోర్టుకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు కూడా పూర్తిస్థాయిలో పరిహారం చెల్లిస్తున్నామని చెప్పారు రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేసి డిసెంబర్ నాటికి తొలి వాకను ఆ పోర్టుకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. భావనపాడులో పోర్టు నిర్మాణంతో ఈ ప్రాంతంలో రూపు రేఖలు మారనున్నాయని, రాష్ట్రంలో పోర్టులు నిర్మాణం త్వరితగతిన చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ వెల్లడించారు.

రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ పోర్టు కోసం అనేక పోరాటాలు చేసినట్లు చెప్పారు. భావనపాడు వద్ద పోర్టు నిర్మాణం వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. పోర్టు నిర్మాణంతో శ్రీకాకుళం జిల్లాకు నాలుగు దశాబ్దాల వెనుకబాటు తొలగిపోతుందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు తరపున ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ముందుగానే నిర్వాసితులకు ఉన్న సమస్యలను క్లియర్ చేస్తామన్నారు. మారిటైమ్ బోర్డు నిధులతో పోర్టు నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వల్లవన్, జిల్లా కలెక్టర్ (శ్రీక్షే), జిల్లా ఎస్పీ జ.ఆర్. రాధిక, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకట కృష్ణారెడ్డి, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, జడ్పీటిసి పి. వసంత రెడ్డి, సర్పంచ్ బాబూరావు, తహసీల్దార్ చలమయ్య, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త: డిఆర్ఓ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జ్యోతిరావు పూలే గొప్పసంఘ సంస్కర్తని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జ్యోతిరావు పూలే 197 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో పట్టిపీడిస్తున్న అంటరానితనాన్ని అస్పృశ్యత, అసమానతలను తొలిగించుటకు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసి సంఘ సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. మహిళలపై వివక్షత పూర్తిగా తొలిగించి వారు కూడా చదువుకోవాలని భావించి ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి, పునాది వేసింది పూలే అని గుర్తుచేశారు. దేశంలోనే మొట్టమొదటిగా తన భార్యను చదివించి, ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన ఘనత మహాత్మా జ్యోతి రావు పూలేకి దక్కుతుందని వివరించారు. ఆయన చేసిన త్యాగాల ఫలితమే మనం అనుభవిస్తున్నామని ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులందరు ఈ విషయాలన్నీ గుర్తుంచుకొని అంకితభావంతో పనిచేసి ఈ సంక్షేమ ఫలాలను సామాన్య ప్రజలకు చేరువచేయాలని కోరారు. వితంతువులకు కూడా సమాజంలో ఇతర మహిళలతో పాటుగా సమాన గౌరవ, మర్యాదలు దక్కాలని ఆశించారు.

ఈ సందర్భంగా ఆయన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్.కృష్ణ, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 15న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పిఠాపురంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ పిఠాపురం కమిటీ సీనియర్ నాయకులు బంగారు కన్నయ్య ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ జరిగింది .ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా ప్రథమ మహాసభ ఏప్రిల్ 15వ తేదీన కాకినాడలో అంగరంగ వైభవంగా జరగనుందని ఆయన అన్నారు. నగరపాలక సంస్థ, పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు సకాలంలో మంజూరు కాక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ అప్పుల ఊబిలో కూరుకుని పోతున్నారని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీలు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను ఆప్కాస్ లో విలీనం చేయడం వల్ల పి .ఎఫ్ , ఈఎస్ఐ సమస్యలు అధికమయ్యాయి అని, వాటిని పరిష్కరించడంలో అధికారులు విఫలం అయ్యారని, ఆప్కాస్ కార్యాలయం విజయవాడలో తప్ప మరి ఏ జిల్లాలోని పెట్టలేనందున కార్మికులు తీవ్ర ఇబ్బందుల గురి అవుతున్నారని ప్రసాద్ అన్నారు. ప్రభుత్వానికి శతబుద్ధి ఉంటే ఇప్పటికైనా ఆప్కాస్ కార్మికులందరినీ పర్మిట్ చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులను పదివాలయాల సెక్రెటరీలకు బదలాయించడం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, కార్మికులను చులకనగా చూస్తున్నారని, కొన్నేళ్లుగా రాని సమస్యలు ఇప్పుడు వస్తున్నాయని, సచివాలయ సెక్రటరీలకు కార్మికులకు పొత్తులు కుదరదం లేదని తరచూ కార్మికులపై సెక్రటరీలు వేధింపులు చర్యలకు పాల్పడుతున్నారని ప్రసాద్ అన్నారు. కాకినాడలో ఏప్రిల్ 15వ తేదీన జరగనున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభలో భవిష్యత్తు కార్యక్రమం వెల్లడిస్తామని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు శేశరపు అప్పలరాజు, మీసాల అన్నపరం, ధనాల నతీష్ కుమార్, ధనాల రాఘవ, ముత్యాల పీరనగు, కాల సుబ్బారావు, ముత్యాల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా కోవిడ్ మాక్ డ్రిల్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లా వ్యాప్తంగా కోవిడ్ మాక్ డ్రిల్ సోమ వారం నిర్వహించారు. కోవిడ్ వ్యాప్తి పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనుటకు సిద్ధం అనే సందేశాన్ని అందించుటలో భాగంగా దీనిని నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో గల సి.హెచ్.సిలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా హాస్పిటల్ లో కోవిడ్19 మాక్ డ్రిల్ ను జరిపారు. అందులో భాగంగా జిల్లా వైద్యఆరోగ్యఅధికారి డా.బగాది జగన్నాథ రావు జిల్లా హాస్పిటల్ ను సందర్శించారు. కోవిడ్ సమయంలో అవసరమైన ఆక్సిజన్ ప్లాంట్లు , వెంటిలేటర్ లు ,అవసరమైన చికిత్స చేయడానికి కావలసిన మందుల అందుబాటును సమీక్షించారు. ఐ సి యు బెడ్ ల పనితీరును ఆరా తీశారు. వైద్యులు, స్టాఫ్ నర్స్ లు అందరికీ కోవిడ్ పై అవగాహనను పరిశీలించారు. కోవిడ్ వ్యాప్తి చెందకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖానికి మాస్కు తప్పని సరిగా ధరించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, వైద్యపరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు.

పార్వతీపురం జిల్లా హాస్పిటల్ లో మొత్తం 150 బెడ్స్ ఉండగా అందులో ఆక్సిజన్ బెడ్స్ 129, ICU బెడ్స్ 15, 6 వెంటిలేటర్ బెడ్స్ ఉన్నాయని నిర్ధారించారు. 17 వెంటిలేటర్ లు, 9 నెబులైజర్లు, 60 ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ , 255 ఆక్సిజన్ సిలిండర్లు, 1PSA, 1 ఆక్సిజన్ స్టోరేజ్ టాంక్ పని చేస్తూ ఉన్నవని నిర్ధారించారు.

ఈ కార్యక్రమంలో అనుపత్రి సూపరింటెండెంట్ డా.వాగ్దేవి, డిప్యూటీ ఎపిడేమియోలజిస్ట్ డా.నవీన్ కుమార్ , అనస్థీషియా డా.ధనుంజయ్, ఆర్.ఎం. ఓ డా.శేషగిరిరావు పాల్గొన్నారు.

COVID 19 మాక్ డ్రిల్ లో భాగంగా చినమెరంగి సి.హెచ్. సి నీ ఆర్.బి.ఎస్. కె సి. ఓ డా. ధవళ భాస్కరరావు, కురుపాం సి.హెచ్. సి నీ జిల్లా మలేరియా అధికారి మరియు టిబి నివారణ అధికారి డా.శ్యామ్, సీతంపేట ఏరియా ఆసుపత్రి సీ డెప్యూటీ డి.ఎం.హెచ్. ఓ డా.విజయ పార్వతి, భద్రగిరి సి.హెచ్. సి నీ ప్రోగ్రాం అధికారి డా.వినోద్ కుమార్ సందర్శించారు.

విద్యా, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వం వాణ్యమైన విద్య అందించడంతోపాటు విద్యార్థుల్లో ఆహార లోపం తలెత్తకుండా పోషక విలువలు పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు. పట్టణంలో పర్యటించి స్థానిక సంకాపీది అంగన్వాడీ కేంద్రం, జిల్లా పరిషత్ సంస్కృతోన్నత పాఠశాల, గ్రామ సచివాలయాన్ని మంగళవారం పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో జగనన్న గోరుముద్ద పథకం అమలును, సరుకుల నిల్వ రికార్డుల నిర్వహణ ను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. వండిన వంటకాల స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడాన్ని గమనించి సంబంధిత అంగన్వాడీ కార్యకర్తలకు మెమోలు జారీ చేయాలని ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాస రావు ను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ను సక్రమంగా అమలు చేయాలని అన్నారు. కేంద్రంలోని చిన్నారులు చికిటిలో ఉండడాన్ని చూసి కారణాలను ప్రశ్నించారు. పార్ట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ లేదని తెలపగా ఇటువంటివి మరలా పునరావృతం కాకూడదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంత మంది గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్నది వివరాలను ఆరా తీశారు. రక్తహీనత లోపం తలెత్తకుండా బలవర్ధకమైన ఆహారాన్ని సక్రమంగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి విద్యా రంగం అంటే అమితమైన ప్రేమ ఉందన్నారు. పేద వర్గాల పిల్లలు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా దీవెన వంటి బృహత్తర పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. పథకాల అమలు క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు జరిగేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. లోపాలను సరిదిద్దుకుని ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. జిల్లా పరిషత్ సంస్కృతోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు ను, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. అంతకుముందు జగన్నాథ పురం లోని ఎర్ర కంచమ్మ గ్రామ దేవత ను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కేతిరెడ్డి విజయ గౌరి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పి.సూర్యనారాయణ, జిసిసి డివిజనల్ మేనేజర్ వి. మహేంద్ర కుమార్, విద్యా శాఖ సహాయ సంచాలకులు రామ జ్యోతి, సీతానగరం మండల విద్యాధికారి సూర్య దేముడు, ఆహార భద్రత అధికారి పోడూరి వెంకట రమణ, కొమరాడ సి డి పి ఒ జి.సుగుణ కుమారి, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

హైపోథైరాయిడ్ పేషెంట్స్ బరువు తగ్గాలంటే.. ఈ సూప్ తాగండి..!

థైరాయిడ్ అనేది గొంతులో ఉండే ఒక గ్రంథి. ఇది శరీరంలో అనేక విధులకు అవసరమైన కొన్ని హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి టి3, టి4 అనే రెండు హార్మోన్లను విడుదల చేస్తుంది. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ.. ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ఎఫెక్ట్ ఉంటుంది. థైరాయిడ్ సమస్య.. హైపోథైరాయిడ్, హైపర్ థైరాయిడ్‌గా ఉంటుంది. థైరాక్సిన్ తక్కువగా విడుదల అయితే.. హైపో థైరాయిడ్‌గా, థైరాక్సిన్ అధికంగా ఉంటే హైపర్ థైరాయిడ్ అని పిలుస్తాం. ఈ మార్పుల కారణంగా.. జీవక్రియ పనితీరు నెమ్మదిగా ఉంటుంది.. దీని కారణంగా బరువు పెరుగుతారు. శరీర ఉష్ణోగ్రత, కేలరీలను బర్న్ చేసే రేటును ప్రభావితం అవుతుంది. దీంతో హైపోథైరాయిడిజం పేషెంట్స్ త్వరగా అలసిపోతూ ఉంటారు, సులభంగా బరువు పెరుగుతారు. పీటితో పాటు.. మలబద్ధకం, పొడి చర్మం, వివరీతమైన ఒళ్లు నొప్పులు, నెలసరి క్రమం తప్పడం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. హైపోథారాయిడిజంను కంట్రోల్‌లో ఉంచడానికి, ఈ లక్షణాలు తగ్గించే మ్యాజికల్ సూప్ రెసిపీని ప్రముఖ డైటీషియన్ మన్‌ప్రీత్ మనతో పంచుకున్నారు. ఈ సూప్‌లో ఉండే.. 5 సుక్ష్మపోషకాలు.. థైరాయిడ్ లక్షణాలను తగ్గిస్తాయని అన్నారు.

సూప్ ఇలా రెడీ చేసుకోండి.. కుక్కర్‌లో 1 చెంచా నెయ్యి వేసి, ఒక క్యారెట్ చిన్న ముక్కలుగా కోసి దానిలో వేసి వేయించండి. ఇప్పుడు 2 చెంచాల నానబెట్టిన ఎర్ర పప్పు వేయండి. ఆ తర్వాత రుచికి తగ్గట్టు ఉప్పు, నల్ల మిరియాల పొడి వేసి తిప్పండి.

తర్వాత కొంచెం నీళ్లు పోసి మరిగించండి, దాన్ని మూత పెట్టి 15 నిమిషాల పాటు ఉడికించండి.

ఇప్పుడు స్టౌ ఆఫ్ చేసి, సూప్‌ను ఒక బౌల్‌లోకి తీసుకోండి, దీనిలో కొన్ని గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు వేసుకుని తాగండి.

ఏటమిన్లు, మినరల్స్ మన శరీరానికి తక్కువ మొత్తంలో అవసరమైన సూక్ష్మపోషకాలు. ఈ పోషకాలు థైరాయిడ్ హార్మోన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఈ సూప్‌లో ఏటమిన్ ఎ, అయోడిన్, ఐరన్, జింక్, సెలీనియం వెంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని డైటీషియన్ మన్‌ప్రీత్ అన్నారు. ఇవి హైపోథైరాయిడిజమ్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి.

ఏటమిన్ ఎ, అయోడిన్ & ఐరన్.. ఏటమిన్ ఎ, అయోడిన్, ఐరన్ లోపం కారణంగా.. థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుంది. హైపోథైరాయిడిజంలో ఈ సూక్ష్మపోషకాల అధికంగా తీసుకోవడం వల్ల.. థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తి మెరుగుపడుతుందని అనేక పరిశోధనలు స్పష్టం చేశాయి.

జింక్, సెలీనియం.. గుమ్మడి గింజలలో జింక్, పొద్దుతిరుగుడు విత్తనాలలో సెలీనియం మెండుగా ఉంటాయి. ఈ రెండు మినరల్స్.. థైరాయిడ్ గ్రంధిని యాక్టివ్ చేస్తాయి. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిని మెరుగుపరచి.. బరువు తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటాయి.

పక్షవాత లక్షణాలు..

స్ట్రోకిని.. బ్రెయిన్ అటాక్ అని కూడా పిలుస్తారు. ఇది మెదడులోని కొంత భాగానికి రక్త సరఫరా ఆగినా, మెదడులో రక్తనాళం పగిలినప్పుడు, పూడుకొనిపోయినా స్ట్రోక్ సంభవిస్తుంది. స్ట్రోక్ కారణంగా శరీరంలో నగభాగం చచ్చుబడిపోతుంది, మెదడు దెబ్బతింటుంది, కొన్ని సందర్భాల్లో మరణానికి దారి తీస్తుంది. స్ట్రోకిను గురయ్యేవారిలో ఎక్కువ మంది 60 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారే. ఈ మధ్యకాలంలో లైఫ్‌స్టైల్ మార్పుల కారణంగా.. యువకులకు, చిన్నవయస్సు వారూ స్ట్రోకిను గురువుతున్నారు. స్ట్రోకిను గురైన తొలి గంటలో వైద్యులకు చూపించగలిగితే శరీరంలోని అవయవాలను కాపాడుకోవచ్చని, ప్రాణాపాయం ముప్పు తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. బ్రెయిన్ స్ట్రోక్ సాధారణంగా కనిపించేవి, తక్కువగా కనిపించే లక్షణాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం.

స్ట్రోక్‌లో రకాలు : బ్రెయిన్‌స్ట్రోక్ ఇస్కిమిక్, హెమరైజ్డ్ అనే రెండు రకాలు ఉంటాయి..

ఇస్కిమిక్.. ధమనిలో అడ్డంకుల కారణంగా ఇస్కిమిక్ స్ట్రోక్ సంభవిస్తుంది. మెదడు రక్తనాళం సన్నబడటం, అవరోధం ఏర్పడటం వలన వస్తుంది. బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యే వారిలో 80 శాతం మంది ఈ రకం స్ట్రోక్‌కు గురవుతుంటారు. కొందరిలో తాత్కాలిక ఇస్కీమిక్ ఎటాక్ ఉంటుంది. ఐదు నిమిషాల లోపు లక్షణాలు కనిపించి ఎలాంటి నష్టాన్ని కలిగించదు.

హెమరైజ్డ్ స్ట్రోక్ రక్తనాళం లోపలి నుంచి లీకేజి, ధమని చిట్లడం వలన ఈ స్ట్రోక్ వస్తుంది. మెదడు రక్తస్రావం రక్తనాళాలను ప్రభావితం చేసే అనేక పరిస్థితుల ఫలితంగా వస్తుంది.

సాధారణ లక్షణాలు.. స్ట్రోక్ సంభవించినప్పుడు ముఖం వేలాడి పోతుంది. స్ట్రోక్‌కు గురైన వ్యక్తి నవ్వలేకపోవచ్చు, కన్ను, నోరు వంగిపోతాయి. మాట్లాడటం, మాట అర్థం చేసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. మరొక సాధారణ లక్షణం చేయి బలహీనంగా మారుతుంది. దీనికారణంగా వ్యక్తి చేయి పైకి లేపలేడు. శరీరం సమతుల్యత కోల్పోతుంది. మీరు ఈ సంకేతాలలో ఏవైనా గమనిస్తే వెంటనే అంబులెన్స్‌కు కాల్ చేయడం ముఖ్యం.

తక్కువగా కనిపించే లక్షణాలు.. స్ట్రోక్ కారణంగా.. దృష్టి లోపం సంభవిస్తుంది. కంటి చూపులో ఇబ్బందులు వస్తాయి. మెదడు వెనుక భాగంలో స్ట్రోక్ సంభవిస్తే.. కంటి చూపుకు కారణం అయ్యే దృశ్య క్షేత్రాన్ని దెబ్బతీస్తుంది.

తీవ్రమైన తలనొప్పి.. హెమరేజిక్ స్ట్రోక్ వచ్చిన వ్యక్తులలో అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి వస్తుంది. మెదడులోని రక్తనాళం పగిలినప్పుడు హెమరేజిక్ స్ట్రోక్ వస్తుంది. ఇది సాధారణంగా హైపర్‌టెన్షన్ వల్ల సంభవిస్తుంది.

ఈ లక్షణాలు కనిపిస్తాయి.. స్ట్రోక్ సంభవిస్తే.. తిమ్మిరి, జలదరింపు, చలనం కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తల తిరగడం, అస్థిరమైన నడక, ఏకాకారం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి. వీటిని విస్మరించకండా.. వెంటనే డాక్టరను సంప్రదించడం మేలు.

కర్బూజ పండు కిడ్నీలను సంరక్షిస్తుంది



కర్బూజా అని కూడా పిలువబడే పుచ్చకాయ, ఇరాన్‌లో ఉద్భవించిన వేసవి పండు. ఈ తీపి, జ్యుసి మరియు జ్యుసి పండు అనేక ప్రయోజనాలతో నిండి ఉంది. ఆయుర్వేద వైద్యుల ప్రకారం, ఈ పండులో యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు మరియు అనేక ఇతర ఆరోగ్యకరమైన లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.

ఈ వేసవిలో మిమ్మల్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాకుండా, ఇది ఆర్థరైటిస్ మరియు యుటిఐల చికిత్సకు కూడా సహాయపడుతుంది. ఈ వేసవి సీజన్‌లో తప్పనిసరిగా ఈ పండును మీరు రోజూ తీసుకునే ఆహారంలో చేర్చాలి. మస్క్ మెలన్ తినడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో

కిడ్నీకి మంచిది ఇందులో పొటాషియం, ఏటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి, ఇవి మూత్రపిండాలకు మంచివిగా భావించబడతాయి మరియు రక్షపోటును అదుపులో ఉంచుతాయి.

వాత మరియు పిట్ట దోషాలను సమతుల్యం చేస్తుంది ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం, పుచ్చకాయ వాత మరియు పిత్త దోషాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది మరియు మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది, అయితే దీన్ని మితంగా తీసుకోండి.

ఒత్తిడిని తగ్గిస్తుంది పుచ్చకాయ మెదడుకు ఆక్సిజన్ ప్రవాహాన్ని పెంచుతుంది, ఇది వేడి నెలల్లో మనస్సును ప్రశాంతపరుస్తుంది మరియు ఒత్తిడిని నిర్వహించడానికి సహాయపడుతుంది మరియు నీటి కంటెంట్ శరీరాన్ని ప్రశాంతంగా మరియు రిలాక్స్‌గా ఉంచుతుంది.

గుండెకు మంచిది రక్తం గడ్డకట్టడాన్ని సహజంగా నన్నబడటం ద్వారా నిరోధించడంలో సహాయపడే ప్రతి స్కందక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది ధమనులలో రక్త ప్రసరణ సాఫీగా జరగడానికి మరియు అదనపు ఒత్తిడి నుండి రక్త నాళాలను రక్షిస్తుంది. ఇవన్నీ కలిసి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

మధుమేహానికి పరిష్కారం తైకంపల్ తరచుగా మధుమేహాన్ని నయం చేయడానికి సహాయపడుతుంది. ఇది మధుమేహం కోసం కొన్ని రక్తంలో చక్కెర స్థాయిలను తొలగిస్తుంది. డయాబెటిక్ రోగులు అనుభవించే అధిక ఆకలిని కూడా పరిష్కరిస్తుంది.

ఊబకాయాన్ని నివారిస్తుంది ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది మరియు చాలా తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ మరియు కొవ్వు పదార్థాలను కలిగి ఉంటుంది. దీన్ని రెగ్యులర్‌గా మధ్యాహ్నం స్నాక్‌గా తీసుకోవడం వల్ల ఎక్కువ సేపు నిండుగా ఉండేలా చేస్తుంది మరియు అతిగా తినకుండా ఉండేందుకు సహాయపడుతుంది. ఇది తక్కువ కేలరీలు మరియు సిటిల్ ఎక్కువ, ఇది మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది.

కర్బూజ జీర్ణ సమస్యలను నివారిస్తుంది జీర్ణ సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల వివిధ రకాల జీర్ణ రుగ్మతలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. తిన్న తర్వాత మీకు ఏదైనా అశాకర్యం అనిపిస్తే, కర్బూజ ముక్కలు కొన్ని తింటే చాలు సమస్య పరిష్కారం అవుతుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మనం నిస్సందేహంగా తినవచ్చు.

జామ పండు తినడం వల్ల ప్రయోజనాలు

మనకు నిత్యం దొరికే పండ్లలో జామ ఒకటి. చాలా మంది జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. పేదవాడి ఆపిల్ అని జామకాయకు పేరు. జామ మొక్కేని కుటుంబానికి చెందిన పండ్ల చెట్టు. జామ ఫ్రూట్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జామలో కూడా చాలా రకాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇందులో ఫైబర్, ఏటమిన్, ప్రోటీన్స్, ఖనిజాలు మరియు యాంటీ యాక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి పోషక విలువలను అందిస్తాయి. జామ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.

జామ పండు ఉపయోగాలు:

జామపండులో ఏటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.

జామ పండులో లైకోపీన్ పుష్కలంగా ఉన్నందున ప్రోస్టేట్ క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. అలాగే రొమ్ము క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటుంది.

ఈ ఫ్రూట్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ ఉన్న కారణంగా ఇది మధుమేహాన్ని అరికడుతుంది.

జామ పండులో పొడియం, పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది బీపీని కంట్రోల్ చేస్తుంది. అంతేకాకుండా గుండెను ఆరోగ్య వంతంగా ఉంచుతుంది. ఇది మలబద్ధకాన్ని కూడా దూరం చేస్తుంది.

జామలో ఏటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. దీనిని తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. కంటిపక్కాల సమస్యను తగ్గిస్తుంది.

జామ పండు ఫొలిక్ యాసిడ్ లేదా ఏటమిన్ బి-9ని కలిగి ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలకు చాలా ప్రయోజనం చేకూరుస్తుంది.

జామ ఆకులు కూడా యాంటీ ఇన్ఫ్లమేటరీ చర్య మరియు యాంటీ బాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్‌ను దూరం చేస్తుంది. అంతేకాకుండా పంటి నొప్పి, కీళ్ల నొప్పులను కూడా తగ్గిస్తుంది.

జామ ఫ్రూట్ లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఇది మీ కండరాల మరియు నరాల నొప్పిని తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

జామపండ్లలో ఏటమిన్ B3 మరియు ఏటమిన్ B6 ఉంటాయి. ఇది మెదడుకు రక్తప్రసరణమును మెరుగుపరచడంలో సహాయపడతాయి. తద్వారా మీ జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

గోవా పండును తినడం వల్ల మీరు బరువు తగ్గుతారు. జలుబు, దగ్గు కూడా రాదు.

నిద్ర సమస్యలు వేధిస్తున్నాయా?

ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్ రోజురోజుకూ పెరిగిపోతుంది. గతంలో ఫోన్ అంటే కేవలం మాట్లాడుకోవడానికి, మెసేజ్‌లు పంపుకోవడానికి మాత్రమే అనుకునే జనం ఇప్పుడు ప్రతి అవసరానికి ఫోన్ తప్పనిసరైంది. ముఖ్యంగా కరోనా మహమ్మారి సేపథ్యంలో ఎట్టిన లాక్‌డౌన్ కారణంగా స్మార్ట్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగింది. పిల్లలకు కూడా ఆన్‌లైన్ క్లాసుల బ్రెండ్ అప్పుడే మొదలైంది. దీంతో పెద్దల నుంచి పిల్లల వరకూ స్మార్ట్ ఫోన్ వాడకం తప్పనిసరైంది. స్మార్ట్ ఫోన్ వాడకం వల్ల లాభాలు ఎన్ని ఉన్నాయో? నష్టాలు కూడా అలాగే ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. స్మార్ట్‌ఫోన్ ఎక్కువగా వినియోగిస్తే మెదడు ఆలోచించే స్థాయి తగ్గిపోతుందని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే ఎక్కువసేపు స్మార్ట్ ఫోన్ వినియోగిస్తే ముఖ్యంగా వయస్సుతో సంబంధంలేకుండా నిద్రలేమి సమస్య వేధిస్తుందని పేర్కొంటున్నారు. స్మార్ట్ ఫోన్ నుంచి వెలువడే కిరణాల వల్ల నిద్రలేమి సమస్య వస్తుందని చెబుతున్నారు. అందువల్ల మీరు వాడే ఫోన్లో కొన్ని సెట్టింగ్స్ మారిస్తే ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చని చెబుతున్నారు.

నైట్ రీడింగ్ మోడ్: ఫోన్ కాంతి ద్వారా వచ్చే నీలి కాంతి ఉద్గారాలు మీకు నిద్రపోయే సమయాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా శరీరంలో ఉత్పత్తయ్యే మెలటోనిన్ అనే హార్మోన్‌ను అడ్డుకోవడం వల్ల నిద్ర సామర్థ్యం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి ఆండ్రాయిడ్ 7.1 వెర్షన్ నుంచి నైట్ లైట్ అనే ఫీచర్‌ను పరిచయం చేశారు. ఇది వినియోగదారుడి లొకేషన్ ఆధారంగా సహజ కాంతికి అనుగుణంగా డిస్‌ప్లే ద్వారా విడుదలయ్యే బ్లూ లైట్‌ను తగ్గిస్తుంది. ఈ అప్‌డేట్ మీరు త్వరగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. ముందుగా ఫోన్‌లోని సెట్టింగ్స్ ఓపెన్ చేసి డిస్‌ప్లే అండ్ బ్రైట్‌నెస్‌ను సెలెక్ట్ చేసి అందులోని నైట్ లైట్/రీడింగ్ మోడ్‌కను ఆన్ చేస్తే కళ్ల ఇబ్బంది లేకుండా ఉంటుంది.

యూట్యూబ్ ఎక్కువగా వాడేవారికి ఇలా: ప్రస్తుత రోజుల్లో యువత ఎక్కువగా యూట్యూబ్ వీడియోలకు ఎడిక్ట్ అయ్యారు. ముఖ్యంగా నిద్రపోయే సమయంలో నిద్ర పాకుండా యూట్యూబ్ చూసే వాళ్లు ఉంటారు. నిద్రవేళ రిమైండర్ ఆన్ చేసి మీరు వీడియోలను చూడటం ఆపివేసేందుకు, నిద్రించడానికి నోటిఫికేషన్‌ను పొందే అవకాశం ఉంది. ముందుగా యాప్‌ని తెరిచి సైన కుడి వైపున ఉన్న ప్రొఫైల్ చిహ్నంపై క్లిక్ చేసి, ఆపై సెట్టింగ్స్ ఓపెన్ చేసి జనరల్ సెలెక్ట్ చేసి నిద్ర సమయాన్ని రిమైండ్ చేయ్ అనే ఆప్షన్‌ను సెలెక్ట్ చేయాలి. టోగుల్‌ని ఆన్ చేసి అవసరమైన విధంగా నిద్రపోయే సమయాన్ని సెట్ చేసుకుంటే సరిపోతుంది.

వేసవిలో మీ చర్మాన్ని ఎండ నుండి రక్షించుకోవడానికి చిట్కాలు

మండుతున్న ఎండలకు ఇంటి నుంచి బయటకు రావలంటేనే ఇబ్బందిగా ఉంది. బయటకి వెళ్లిన వెంటనే చర్మం కాలిపోయి టాన్ అవుతుంది. సూర్యునిలోని UV కిరణాలు చర్మాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయి మరియు పొడిగా చేస్తాయి. అందుకే వేసవిలో బయటికి వెళ్లేటపుడు సన్‌స్క్రీన్ రాసుకోవడం చాలా ముఖ్యం.

ఎండాకాలం ఎండలో బయటకు వెళ్లేటపుడు సన్‌స్క్రీన్‌ను అప్లై చేయడం తప్పనిసరి. ఎందుకంటే వేసవిలో ఎప్పుడైనా సన్‌స్క్రీన్ లేకుండా బయటకు పస్తే, మీ చర్మం కాలిపోవడం ఖాయం. సన్‌స్క్రీన్ మీ చర్మ సంరక్షణ దినచర్యలో భాగంగా ఉండాలి. ఎందుకంటే సూర్యుడి నుండి వచ్చే UV కిరణాలు చర్మానికి మరియు ముఖ్యంగా ముఖానికి చాలా ప్రమాదకరమైనవి.

UV కిరణాల నుండి రక్షిస్తుంది సూర్యుని హానికరమైన UV కిరణాల నుండి చర్మంపై రక్షిత పొరను సృష్టించడం సన్‌స్క్రీన్‌ను అప్లై చేయడానికి ప్రధాన కారణాలలో ఒకటి. ఇది సన్ డ్యామేజ్ నుండి చర్మాన్ని రక్షిస్తుంది. హానికరమైన UV కిరణాల నుండి మీ చర్మాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. అందుకు ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి.

సన్‌స్క్రీన్ ముఖ్యంగా వేసవిలో బయటకు వెళ్లేటప్పుడు గుర్తుంచుకోవలసిన ప్రధాన విషయం ఏమిటంటే మంచి సన్‌స్క్రీన్ అప్లై చేయడం. మీ ముఖం, మెడ, చేతులు మరియు కాళ్లకు సన్‌స్క్రీన్‌ను సున్నితంగా మరియు పూర్తిగా వర్తించండి. మీరు ఇంటి నుండి బయటకు వెళ్లడానికి 15 నిమిషాల ముందు సన్‌స్క్రీన్‌ని అప్లై చేయాలి.

లేత రంగు దుస్తులు ధరించండి వేడి వేసవి రోజులలో లేత రంగు మరియు శుభ్రమైన బట్టలు ధరించడానికి ప్రయత్నించండి. భారీ మరియు మిశ్రమ బట్టలు ధరించవద్దు. మీ చర్మానికి వ్యతిరేకంగా వదులుగా మరియు శ్వాసించే బూట్లు ధరించడానికి ప్రయత్నించండి.

కారులో జాగ్రత్తగా ఉండండి కారు అద్దాలు యువి కిరణాలను లోపలికి అనుమతించవని నమ్ముతారు కానీ అది పూర్తిగా నిజం కాదు. ఆ గ్లాసులోంచి కిరణాలు కూడా చొచ్చుకుపోతాయి. మీ చర్మాన్ని పూర్తిగా కప్పి ఉంచే సన్‌స్క్రీన్ మరియు దుస్తులను ధరించడం ద్వారా సూర్యుని నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి.

అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది ప్రతి ఒక్కరూ తమ చర్మాన్ని ఇష్టపడతారు. వేసవిలో చర్మాన్ని రక్షించుకోవడానికి సన్ స్క్రీన్ అప్లై చేయాలి. ఇది చర్మాన్ని ముదతలు, ఫైన్ లైన్స్, హైపర్ పిగ్మెంటేషన్, డ్రై స్కిన్, ఫోటో డ్యామేజ్ మరియు సన్‌స్పాట్స్ నుండి రక్షిస్తుంది. సన్‌స్క్రీన్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంగా కనిపించే చర్మాన్ని కాపాడుకోవచ్చు. చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది మీ చర్మంపై సన్‌స్క్రీన్ అప్లై చేయడం వల్ల సూర్యుడి హానికరమైన UV కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది మరియు చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

టానింగ్ మరియు సన్ బర్న్ నివారిస్తుంది సన్‌స్క్రీన్ చర్మాన్ని రక్షించడానికి పని చేస్తుంది మరియు హానికరమైన UV కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. అంతేకాకుండా ఇది సన్ టాన్ మరియు సన్ బర్న్ నుండి చర్మాన్ని రక్షిస్తుంది.

కుల వివక్షత కు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి , జ్యోతి రావు పూలే

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): ప్రజా సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలను అందిస్తున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లాల కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం లోని 34 వార్డు కార్పోరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన గడపగడపకు జగనే మా భవిష్యత్తు కార్యక్రమానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అయితే వారు వెళ్లిన ప్రతి గడపలోను ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉండడంతో.. లబ్ధిదారులే స్వయంగా జగనన్న ప్రభుత్వం నుంచి ఏ ఏ పథకాల ద్వారా తాము లబ్ధి పొండినది చెప్పి ఆనందం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా టీటీడీ చైర్మైన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మాట తప్పని మడమతిప్పని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసత్వాన్ని ముఖ్యమంత్రి జగన్ ఉనికిపుచ్చుకున్నారన్నారు.. ఇచ్చిన మాట కట్టుబడి ఉండే గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతమన్నారు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంతో పాటూ .. రాష్ట్ర ప్రజల సంకేమము , అభివృద్ధి దృష్టిలో ఉ%శీ%చుకొని అదనంగా అనేక సంకేమ పథకాలను ప్రవేశపెట్టిన ప్రజాపక్షపాతి వైయస్ జగన్ అని కొనియాడారు.. దేశంలో ఏ ముఖ్యమంత్రి తీసుకోలేని సాహసోపేత నిర్ణయాలు మన ముఖ్యమంత్రి తీసుకున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సంక్షేమ ఫలాలు పేద బడుగు బలహీన వర్గాల వారికి మహిళలకు లబ్ధి చేకూరేలా నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామ వార్డు స్థాయి నుంచి అభివృద్ధి జరుగుతుందని తెలియజేసారు.

విద్య వైద్య రంగాల్లో చారిత్రాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు నిరాటకంగా కొనసాగాలన్నా.. పిల్లల భవిష్యత్తు బాగుపడాలన్నా.. రాష్ట్ర%శీ% అభివృద్ధిపదంలో నడవలన్నా.. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన ఉందనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు. రెండు లక్షల కోట్ల రూపాయలు నేరుగా పేదల ఆకౌంట్లో జమ చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఒక్క జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనంటూ కొనియాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే ప్రజా సంక్షేమం రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని , అందుకే తాము ఎక్కడికి వెళ్ళినా తమకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నిరంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమానికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచిస్తారని, ప్రతి గడపలోనూ జగనన్న లబ్ధిదారులు ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, స్టేట్ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, మహిళా కో ఆర్డినేటర్ గరికిన గౌరీ, ద్రోణంరాజు శ్రీవాత్సవ, SKML చైర్మన్ కొల్లి సింహాచలం, జీవీఎంసీ కార్పొరేటర్లు తోట పద్మావతి, విల్లూరి భాస్కర రావు, కోడిగుడ్ల పూర్ణిమ & శ్రీధర్, మాసిపోగు రాజు, కోడూరు అప్పలరత్నం, ఉరికూటి నారాయణ రావు, చెన్నా జానకిరామ్, కో ఆప్షన్ మెంబర్స్ షరీఫ్, వార్డ్ ప్రెసిడెంట్స్ సర్వేశ్వర రెడ్డి, పీతల వాసు, దశమంతుల మాణిక్యాల రావు, మూలే రామిరెడ్డి, అలుపన కనకరెడ్డి, శంకభక్తుల సన్యాసి రావు, మైఖేల్ రాజు, జేసిఎస్ ఇంచార్జ్ లు దొడ్డి రామానంద్, కర్రి నీలకంఠం, , 34వార్డ్ నాయకులు లింగం శ్రీను, లండా రమణ, తాతబ్బాయి, వెంకటేష్, దూడ అప్పారావు, గొడ్డు అప్పారావు, గద్దేపల్లి అప్పన్న, రాములమ్మ, కొండబాబు, సచివాలయం కన్వీనర్స్, వాలంటీర్స్, అధిక సంఖ్య లో ప్రజలు హాజరయ్యారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ టిడిపి ఆధ్వర్యంలో ధర్నా

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం స్థానిక సబ్ స్టేషన్ ఎదురుగా మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షుడు వియ్యపు చిన్న అధ్యక్షతన సోమవారం టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఇదేమి రాజ్యం దోపిడీ రాజ్యం , పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలంటు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2019 తర్వాత ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం జరిగిందని, దీనివలన ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని, పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించకపోతే ప్రజల నుండి తీవ్ర ఉద్యమం ఎదుర్కోవాల్సి ఉంటదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అట్ట సన్యాసి అప్పారావు, పైల బుజ్జి, సన్నీ దేముడు, పైల రథాల సన్యాసిరావు, మండల మహిళా అధ్యక్షురాలు పైలా వరలక్ష్మి, పైల కృష్ణ, వర్రీ చంద్రశేఖర్, కొండలరావు, బాలాజీ, అభి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం, తుమ్మపాల మేజర్ పంచాయతిలో రెండోవ రోజు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని మెయిన్ రోడ్డు, కొత్తపేట వీధి ప్రాంతాలలో ప్రతి ఇంటికి వెళ్ళి వైకాపా నిరంకుశ పాలనపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసారు.నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేంత వరకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుమ్మపాల గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక భీముని గుమ్మ జంక్షన్ వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం కుల నిర్మూలన పోరాటాల పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జన్మదినోత్సవ సందర్భంగా ఆ మహనీయునికి జన్మదినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర బీసీ సాధికారిక కన్వీనర్ మల్ల సురేంద్ర పాల్గొని ముందుగా పూలమాల వేసి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ , శాస్త్రాల లొసుగులు కనిపెట్టి వాటి అసలు రూపం నిగ్గు తేల్చిన సాంఘిక విప్లవ మూర్తి, మనువాదులపై అలుపెరగని పోరాటం చేసిన పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాలకు విద్య నేర్పించిన విద్యాప్రాధాత, మానవ హక్కుల కోసం నిరంతరం పనిచేసిన నిజమైన "మహాత్ముడు" మహాత్మ అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో 82 వార్డు ఇంచార్జ్ పోలవరపు త్రినాథ్. ఆది ఆంధ్ర సంఘం అధ్యక్షులు బెల్లాన నూకరాజు . పందిరి దయాల్ రాజ్ . పూతల శ్రీను . 83వ వార్ ఉపాధ్యక్షులు సిమిటి రామకృష్ణ. నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బెల్లాన శ్రీనివాస్. ఆకులు నానాజీ నియోజవర్గం ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరవాడ సురేష్. నియోజకవర్గ ఎస్సీ సెల్ మీడియా కోఆర్డినేటర్ భానుచంద్ అఖిల్. అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి , రచయిత మహాత్మా జ్యోతి రావు పూలే అని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీరామమూర్తి అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతి రావు పూలే 197వ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే అని కొనియాడారు. రైతు సమస్యలపై అమితాశక్తి ప్రదర్శించి వివిధ ప్రాంతాల్లో ఉద్యమించిన బహుజన సామాజిక విప్లవోద్యమ పితామహులు మహాత్మా జ్యోతి బాపూలే అని తెలిపారు. ఆయన సతీమణి సావిత్రి భాయ్ పూలే కూడా నిస్వార్థ సేవలందించిన మహనీయురాలని వారిద్దరూ అమరజీవులుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన ఘన నివాలి అని పేర్కొన్నారు.

వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఏ విధమైన సౌకర్యాలు లేని సమయంలో మహాత్మా జ్యోతి రావు పూలే ఎన్నో పోరాటాలు చేసినట్లు తెలిపారు. భారతదేశంలో బాలికల కోసం ఒక ప్రత్యేక పాఠశాల ప్రారంభించిన ఘనత మహాత్మా జ్యోతి రావు పూలే కు చెందుతుందని పేర్కొన్నారు. జ్యోతి రావు పూలే. సతీమణి సావిత్రి భాయ్ పూలే మహిళలకు ఒక స్కూల్ ఏర్పాటు చేసి మార్గ దర్శకులైనారన్నారు.

ఈ కార్యక్రమంలో వెనుక బడిన తరగతుల కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ అధికారి ప్రసాద్ , సెట్విస్ సీఈఓ, బిసి సంక్షేమ శాఖ అధికారులు, వివిధ బిసి కార్పొరేషన్ల డైరక్టర్లు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాస్టర్ ఆశీర్వాదం జన్మదిన వేడుకలు

బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో పాస్టర్ ఆశీర్వాదం 80వ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని రెవరెండ్ ఎమ్ విజయకుమార్ అధ్యక్షతన జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.80వ వసంతంలోకి అడుగు పెట్టిన పాస్టర్ డాక్టర్ రెవ రెండ్ఎమ్ ఆశీర్వాదం బలభద్రపురం గ్రామం లో దాదాపు 40 సంవత్సరాల పైగా పెంతుకోస్తు దేవుని సంఘం ద్వారా పరిచర్య చేస్తున్నారు.సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ కి రిజైన్ చేసి 1980 లో బలభద్రపురం గ్రామంలో పరిచర్య మొదలుపెట్టారు.అధిక సంఖ్యలో ప్రజలు అభిమానులు ఈ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఆశీర్వాదం, రూతు సరోజినీ దంపతులను పలువురు సత్కరించారు.అనంతరం విందు భోజనం తో జన్మదిన వేడుకలు ఘనంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, కుటుంబ సభ్యులు, స్నేహితులు క్రైస్తవ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎముకల దృఢత్వానికి వ్యాయామం ఎంతైనా అవసరం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎముకలు పటిష్టంగా ఆరోగ్యవంతంగా ఉండేందుకు పౌష్టికాహారం శారీరిక శ్రమ ఎంతైనా అవసరమని ఆర్థోపెడిక్ వైద్యులు ఆళ్ల వసంత కుమార్ తెలిపారు. స్థానిక జార్జి క్లబ్బు లో అనకాపల్లి వాకర్స్ క్లబ్ ఆస్ట్రోపరాసిస్ అనే ఎముకుల వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు ఎల్లపు సాంబశివ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వసంత్ కుమార్ మాట్లాడుతూ ఆస్ట్రోపోరోసిస్ అనే ఎముకలు గుల్లభారే వ్యాధి తగిన పౌష్టికాహారం తినకపోవడం వలన శారీరక శ్రమ లేకపోవడం వల్ల సంక్రమిస్తుంది అన్నారు ప్రతి ఒక్కరు ప్రతిరోజూ ఉదయం నడక లేదా వ్యాయామం తప్పనిసరిగా చేయాలని పాలు పెరుగు రాగి అంబలి లో కాల్షియం ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఈ వ్యాధి రాదని అన్నారు విటమిన్ బి లోపం వలన కూడా ఎముకలు గుల్లభారతాయన్నారు, ఉదయం ఏడు గంటల ఎండలో విటమిన్ డి లభిస్తుందన్నారు. 45 సంవత్సరాలు పైబడిన మహిళలనెలసరి ఆగిపోవడం వలన ఈస్ట్రోజన్ హార్మోన్ వల్ల ఎముకలు పటిష్టత తగ్గిపోవడం చిన్న ప్రమాదం ఎముకల్లో విరిగిపోవడం అంటివి జరుగుతాయన్నారు. తగిన పౌష్టికాహారం నడకవంటి వ్యాయామం, వలన ఈ వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చు అన్నారు కార్యక్రమంలో రుమటాలజిస్ట్ డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనారాయణ, ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ ఏ ఇ పి డాక్టర్ డి డి నాయుడు, క్లబ్బు కార్యదర్శి భేశే ట్టి రామకృష్ణ, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక గురువు, రచయిత ఎక్కిరాల భరద్వాజ వర్ధంతి (ఏప్రిల్ 12)

ఆచార్య ఎక్కిరాల భరద్వాజ ఒక ఆధ్యాత్మిక గురువు, రచయిత. విశేషించి ఆంధ్రదేశానికి షిరిడీ సాయిబాబా మాహాత్మ్యమును పరిచయము చేసి, గురు శుశ్రూష సంప్రదాయము పట్ల సరైన అవగాహనను ఇచ్చిన వ్యక్తిగా భరద్వాజ ప్రసిద్ధుడు. దత్త సంప్రదాయమును ప్రచారం చేసారు. షిరిడీకి వచ్చే భక్తులలో అధికులు దక్షిణాది వారంటే అందులో భరద్వాజ గారి కృషి చాలా ఉంది. ఎక్కిరాల భరద్వాజ 1938, అక్టోబర్ 30 న బాపట్లలో జన్మించారు. ఐ.ఎ.ఎస్.గా కొంత కాలం పనిచేసి ఆ తరువాత ఆంగ్లోపాధ్యాయునిగా పనిచేశారు. తన 36వ సంవత్సరాన అలివేలు మంగమ్మగారితో వివాహం జరిగింది. సాయిబాబా అను పక్ష పత్రికను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లో కుల, మత, ప్రాంతీయ తత్వాలకు అతీతంగా షిర్డీ సాయిబాబాను గూర్చి విస్తారంగా, విశేషంగా ప్రచారం చేస్తూ సత్సంగములను ఏర్పాటు చెయ్యటమే కాకుండా ఎన్నెన్నో సాయి మందిరాల నిర్మాణానికి ప్రేరణగా నిలిచారు. ఈయన ఆంగ్ల సాహిత్యంలో ఉన్నత విద్య చదివారు. ఐ.ఏ.ఎస్. పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. షిరిడీలో సమాధి మందిరం వద్ద కలిగిన కొన్ని ఆధ్యాత్మికానుభవాల తరువాత ఐ.ఎ.ఎస్. బాధ్యతలను వదలి ఆంగ్లభాష అధ్యాపకునిగా చేరారు. ఎక్కిరాల భరద్వాజ ఎన్నో ఆద్యాతిక మరియు సాయితత్వ పుస్తకాలు వ్రాసినారు. ఆచార్య ఎక్కిరాల భరద్వాజ 1989, ఏప్రిల్ 12న మహాసమాధి చెందారు. ఈయన సమాధి ఒంగోలు లోని సాయి మందిరంలో ఉన్నది. నిత్యమూ వేలాది భక్తులు ఈయన సమాధిని దర్శించుకుంటూ ఉంటారు. ఒంగోలులోని శ్రీ మాస్టర్ యూనివర్సల్ సాయి ట్రస్టు, ఆచార్య భరధ్వాజ శాంతి ఫౌండేషన్ లు ఈయన రచనలను, సందేశాన్ని ప్రచారం చేస్తున్నది.

డా. జె. వి. ప్రమోద్ కుమార్
జర్నలిస్ట్ 9490833108.

పారిశ్రామిక ప్రమాద బాధితులకు ప్రభుత్వం పరంగా పూర్తి భరోసా



కాకినాడ, (విశాఖ సమాచారమ్): పారిశ్రామిక ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు అన్నారు. 2021, మార్చి 11వ తేదీన కాకినాడ గ్రామీణం, సర్పవరంలోని టైకీ ఇండస్ట్రీస్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన ఇద్దరు కార్మికులు, గాయపడిన నలుగురు కార్మికులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 24 లక్షలు ఆర్థిక సహాయం మంజూరైంది. మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో కలెక్టర్ కృతికా శుక్లా, శాసనసభ్యులు కురసాల కన్నబాబు.. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను అందజేశారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తులు కాకర్ల సుబ్రహ్మణ్యం, తోటకూర వెంకటరమణ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు చొప్పున అందజేశారు. అదే విధంగా ప్రమాదంలో గాయపడిన కలగ సత్య సాయిబాబు, కుడిపూడి శ్రీనివాసరావు, నమ్మి సింహాద్రి రావు, రేగెల్ల రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ. లక్ష చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ దురదృష్టవశాత్తు పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటోందని.. బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తోందని తెలిపారు. శాసనసభ్యులు కురసాల కన్నబాబు బాధిత కుటుంబాలకు మేలు జరగాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారన్నారు. దీంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా కూడా ఆర్థిక సహాయం మంజూరైనట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు అర్హత మేరకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. కుటుంబంలో పిల్లలకు చదువు పరంగా ఏ సాయం కావాలన్నా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆ లోటును కొంతవరకైనా తీర్చాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ఫ్యాక్టరీల్లో ప్రమాదాలు జరక్కుండా ఫ్యాక్టరీల చట్టం, పర్యావరణ పరిరక్షణ చట్టం-1986, రాష్ట్రస్థాయి కమిటీల నిబంధనల మేరకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని అన్ని పరిశ్రమలకు ఆదేశాలిచ్చామని.. పరిశ్రమల్లో ప్రమాదాలు జరక్కుండా పరిశ్రమలు, కాలుష్య నివారణ, విపత్తు నిర్వహణ, రెవెన్యూ, కార్మిక తదితర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు తనిఖీలు చేస్తున్నాయని కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు.

పరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి: శాసనసభ్యులు కురసాల కన్నబాబు: పారిశ్రామిక ప్రమాద బాధితులకు ప్రభుత్వ పరంగా పూర్తి భరోసా కల్పించాలనేది గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గారి ఆకాంక్ష అని కాకినాడ గ్రామీణం శాసనసభ్యులు కురసాల కన్నబాబు అన్నారు. సీఎంఆర్ఎఫ్ సాయంతో కలుపుకుంటే మరణించిన వారి కుటుంబాలకు రూ. 50 లక్షలు చొప్పున, బాగా గాయపడిన వారి కుటుంబాలకు రూ. 11 లక్షలు చొప్పున, గాయపడిన వారి కుటుంబాలకు రూ. 6 లక్షలు చొప్పున సహాయం అందినట్లు వివరించారు. పరిహారం సొమ్మును సద్వినియోగం చేసుకొని.. తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వారు ప్రత్యేక చొరవతో బాధిత కుటుంబాలకు ఆసరాగా నిలిచారన్నారు. ఆర్థిక కార్యకలాపాలకు కీలకంగా ఉన్న కాకినాడ జిల్లాను పారిశ్రామిక ప్రమాద రహిత జిల్లాగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని.. పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలు నిబంధనలకు అనుగుణంగా భద్రతా ప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా శాసనసభ్యులు కురసాల కన్నబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డి, కాకినాడ గ్రామీణ మండలం తహసీల్దార్ మురార్జీ తదితరులు హాజరయ్యారు.

విశాఖ స్టీల్‌ను ప్రైవేట్ కాకుండా తెలంగాణ ప్రభుత్వం జడ్ వేస్తామని ప్రకటించడం హర్షణీయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏ భారీ పరిశ్రమన్నైనా కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ చేస్తానంటే ఆ రాష్ట్ర ప్రభుత్వమే ఆ పరిశ్రమను కొనాలి. సింగరేణిని బిజెపి ప్రైవేట్ చేస్తానంటే తెలంగాణా ప్రభుత్వమే సింగరేణిని కొంటామని ప్రకటించడంతో బిజెపి కేంద్ర ప్రభుత్వం తోకముడిచింది. విశాఖ స్టీలను కూడా తెలంగాణా ప్రభుత్వమే కొంటామని ప్రకటించడం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు. కేరళలో హిందూస్థాన్ ప్రింటర్స్‌తో సహా రాష్ట్రంలోని ఏ కేంద్ర ప్రభుత్వ పరిశ్రమైన అమ్ముతామని ప్రకటిస్తే

కేరళ రాష్ట్ర ప్రభుత్వమే కొనాలని నిర్ణయించింది. హిందూస్థాన్ ప్రింటర్స్‌ని కొని కేరళ రాష్ట్ర ప్రభుత్వమే లాభాలతో నడిపిస్తున్నది. తమిళనాడులోని సేలం స్టీల్‌ప్లాంట్, నైవేలీ లిగ్నైట్‌లను అమ్మాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఆ పరిశ్రమలను తామే కొంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. దానితో కేంద్ర ప్రభుత్వం సేలం స్టీల్, నైవేలీ లిగ్నైట్‌ల అమ్మకాలు ఆగిపోయాయి. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బిజెపితో లాలూచిపడి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కొంటామని నేటికి ప్రకటించలేదు. బిజెపిని ఎదిరించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ప్రజలు, కార్మికులు భావిస్తున్నారు. గత 2సం?రాల నైగా కేంద్ర బిజెపి ప్రభుత్వం భారీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్ముతామని పదేపదే ప్రకటిస్తున్నది. 22మంది ఎం.పిలు వున్నా వైసిఆర్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం "రేమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లు మౌనం దాల్చింది.

గత సం.ర కాలంనైగా విశాఖ స్టీల్‌ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడపకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం మోకాలడ్డింది. విశాఖ స్టీల్‌లోని బ్లాస్‌ఫర్నేస్ 3ను మూసివేసింది. విశాఖ స్టీల్‌లోని అనేక విభాగాలు అపింది. దేశంలో అన్ని స్టీల్‌ప్లాంట్‌కు లాభాలు వచ్చిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సుమారు 3వేల కోట్లు నష్టాలు మూటకట్టింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నూరు శాతం సామర్థ్యంతో నడపాలని స్టీల్ పారాటకమిటీ ఒత్తిడి చేస్తున్నది. ఫలితంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ముడిఖనిజం, మూలధనం సమకూర్చడానికి ఆసక్తి కలిగిన వారు కోసం యాజమాన్యం 27-03-2023న నోటిఫికేషన్ జారీ చేసింది.

కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మాలనే ప్రయత్నాలను మా పారాట కమిటీ అడుగడుగా అడ్డుకుంటున్నది. బంగారు బాతు లాంటి విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎందుకు అమ్ముతారో కేంద్ర బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. దేశంలో అన్ని స్టీల్‌ప్లాంట్‌లకు సొంత గనులు వున్నా విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు ఎందుకు ఇవ్వరు? కేంద్ర ప్రభుత్వ కుట్రలను, రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిలదీయలేకపోతున్నారు? రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్లే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఇటువంటి అద్వాన్న పరిస్థితి దాపురించింది. 32మంది ప్రాణాల బలిదానంతో విశాఖ స్టీల్‌ప్లాంట్ సాధించుకున్నాం. 16వేల మంది నైతులు 22వేల ఎకరాల భూముల త్యాగాల ఫలితంగా వచ్చినది విశాఖ స్టీల్‌ప్లాంట్. దేశంలో సముద్ర తీరంలో వున్న ఏకైక స్టీల్‌ప్లాంట్ విశాఖ స్టీల్. కేవలం 5వేల కోట్లు పెట్టుబడి ఆనాటి కేంద్ర ప్రభుత్వం పెడితే తిరిగి రూ? 50వేల కోట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు, డివిడెండ్‌ల రూపంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ చెల్లించింది. ఇతర స్టీల్‌ప్లాంట్‌ల కంటే విశాఖ స్టీల్‌ప్లాంట్ అదనంగా సాలీనా రూ? 2వేల కోట్లు ముడిఖనిజం కొనడానికి ఖర్చు పెట్టవలసిరావడం కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసిఆర్ కాంగ్రెస్‌ల నిర్వాకం కాదా?

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు సమకూర్చాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ముడిసరుకు, మూలధనం సమకూర్చి నూరు శాతం సామర్థ్యంతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నడిపించాలి. లేని యెడల విశాఖ ఉక్కు పరిరక్షణ పారాట కమిటీ తమ పారాటాలను ఉధృతం చేయవలసివస్తుందని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైసిపి జిల్లా పార్టీ కార్యాయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు అధ్వర్యంలో మంగళవారం జిల్లా బి.సి విభాగం నేత మన్యాల శ్రీనివాస్ నిర్వహణ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి తి.తి.దే చైర్మన్ , పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బా రెడ్డి పూలుమాలతో నివాళి అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళల కోసం మొదటగా పారాటం చేసిన వ్యక్తి మహాత్మా జోతిరావు పూలే. మగవారితో సమానంగా మహిళలు తెలియెత్తుకు తిరగాలి అని కృషి చేసిన వ్యక్తి జోతిరావు పూలే. పూలే మహిళల కోసం చేసిన పారాటాల స్ఫూర్తిని తరవాత కొనసాగించిన వ్యక్తి అంబేద్కర్.

పూలే ని ఆదర్శంగా తీసుకుని ఏ రాష్ట్రంలో లేని విదంగా మహిళలకు 50% పదవులు ఇచ్చిన వ్యక్తి సీఎం జగన్. బీసీ ల పట్ల, మహిళ పట్ల సీఎం జగన్ కి ఉన్న అవగాహనే ఈ రోజు సీఎంని మహిళ చక్రపతి అని అంటున్నారు. రానున్న రోజుల్లో అందరూ సీఎం జగన్ క అండగా ఉండాలి. మా నమ్మకం నువ్వే, మా భవిష్ నువ్వే జగన్ కార్యక్రమంలో అందరూ పాల్గనాలి అని అన్నారు.

ఈ కార్యక్రమానికి నగర మేయర్ శ్ గొలగాని హరి వెంకట కుమారి, శాసన మండలి సభ్యులు పండుల రవీంద్ర బాబు , పంచి కృష్ణ శ్రీనివాస్, వరుదు కళ్యాణి , శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , సమన్వయ కర్త కేకే రాజు, మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, నియోజకవర్గ పరిశీలకులు జి.వెంకటేశ్వరరావు ,చొక్కకుల వెంకట రావు , రాష్ట్ర వివిధ కార్పొరేషన్ చైర్మన్లు జాన్ వెస్లీ , రాష్ట్ర బి.సి కమిషన్ సభ్యులు పక్కి దివాకర్ , జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పల్లా చిన్నతల్లి , కే.వి బాబా, అల్లా కృష్ణ , రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, పార్టీ ముఖ్య నాయకులు ఉడా రవి , అల్లంపల్లి రాజ బాబు , మంత్రి రాజశేఖర్ , బ.హెచ్ ఫరూక్ , ట్రాణంరాజు శ్రీవత్సవ్ , పేర్ల విజయ చంద్ర, నడింపల్లి కృష్ణ రాజు , మొల్లి అప్పారావు, సతీష్ వర్మ, పెదాడ రమణి కుమారి , జోనల్ ఇన్ చార్జులు సునీల్, మరుతి ప్రసాద్, బి పద్మావతి జిల్లా అనుబంధ అధ్యక్షులు అడ్డాల కృప జ్యోతి , అప్పన్న , బోని శివ రామ కృష్ణ , బొండా ఉమామహేశ్వరరావు , డిప్యూటి ఫ్లోర్ లీడర్ ఆళ్ళ శంకర రావు , కార్పొరేటర్లు రెయ్యి వెంకట రమణ, అక్కరమని రోహిణి, శేశకల, కో అప్షన సభ్యులు ఎం.డి పరీఫ్ , సేన పతి అప్పారావు పార్టీ, యతిరాజులు నాగేశ్వరరావు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో అసమానతలు రూపుమాపుదాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శాలను ఆచరిస్తూ సమాజంలో మిగిలి ఉన్న అసమానతలను రూపు మాపేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గుండాల వద్ద గల జీవీఎంసీ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే 197 వ జయంతోత్సవా లకు ఆయన అధ్యక్షత వహించారు. ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి, జిల్లా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితమే సమాజం ప్రగతి పదంలో పయనించాలంటే బాలికలకు విద్య అవసరమని గుర్తించి పూలే మహిళలకు పాఠశాల ప్రారంభించారని చెప్పారు. అట్టడుగు వర్గాల వారిలో చైతన్యం తీసుకువచ్చి సమాన హక్కుల కోసం పొరాడారని తెలిపారు.పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతి మాట్లాడుతూ మహాత్మా పూలే సమ సమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడని వారి అడుగుజాడల్లో మనమంతా నడవాలన్నారు. భగవంతుడు ఒకడేనని ఆయనను ప్రతివారు ఆరాధించవచ్చని బోధించారని, వర్ణ వివక్ష లింగ వివక్ష నిర్మూలనకు కృషి చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూలే ఆశయాలు అనుసరించి ప్రస్తుత కాలానుగుణంగా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. నాడు నేడు కార్యక్రమంతో పేదల వద్దకు కార్పొరేట్ విద్యను తీసుకొచ్చారన్నారు. గృహిణి పేరిన ఇల్లు ఇస్తున్నారని, అమ్మఒడి, ఆసర వంటవన్నీ ఇస్తూ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. విద్యా వైద్య రంగాలలో విప్లవాన్ని తీసుకువచ్చి అణగారిన వర్గాలకు అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. పూలేని గూర్చి అద్భుతమైన ప్రసంగం చేసిన హరదీపిక, జ్యోత్స్న లను కలెక్టర్ ఎంపీ అభినందించారు. విద్యార్థి వేసిన పూలే వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బి.వరాహ నత్యవతి, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కే రాజేశ్వరి, తెలుకల కార్పొరేషన్ డైరెక్టర్ జగదీష్ కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న బుడుమూరి గోవింద్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12వ వార్డు, పెద్ద గదిలి గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి మారువార పండుగ సందర్భంగా శివారు గ్రామాల నుంచి భక్తులు మొక్కులు చెల్లించుకొని అభిషేకాలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు, శ్రీ పోలమాంబ ఆలయ అధ్యక్షుడు బుడుమూరి గోవింద్ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయనతోపాటు కార్యదర్శి మువ్వల శ్రీను,సహాయ కార్యదర్శి సీయ్యాద్రి శ్రీను,మా సలహాదారుడు బుడుమూరి నీలకంఠం,రాయి అప్పాజి ,తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్)లో భారీ చేరికలు

విజయవాడ, (విశాఖ సమాచారమ్): జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా విజయవాడ గాంధీనగర్లో గల పార్టీ కార్యాలయంలో మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అమీన్ భాయ్ అధ్యక్షత పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ కార్యదర్శి పిట్ట వరప్రసాద్ హాజరై ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు ముస్లింలపై దాడులు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో, గంజాయి,మత్తు పదార్థాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయని దానికి బానిసలైన వ్యక్తులు హత్యలు,అత్యాచారాలకు, దోపిడీలకు పాల్పడుతుంటే ప్రభుత్వం వారిని కట్టడి చేయడంలో విఫలమైందని విమర్శించారు.అంబేద్కర్ వాదులుగా,రిపబ్లికన్ పార్టీ కార్యకర్తలుగా పీటికి వ్యతిరేకంగా పారాడవలసిన ఆవశ్యకతను ఆయన వివరించారు.సభాధ్యక్షులు అమీన్ భాయ్ మాట్లాడుతూ ముస్లిం యువతీ యువకులకు అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర పర్యింగ్ ప్రెసిడెంట్ మేక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీలు ఐక్యంతో రాజ్యాధికారం సాధించాలని ఆకాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యావంతులైన యువతీ యువకులు పార్టీ కండువా కప్పుకొని పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారు.

మహమ్మద్ ముస్తాక్ ఎన్. టి.ఆర్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులుగా,అడ్వకేట్ లక్ష్మణరావు ఎన్ టిఆర్ జిల్లా లీగల్ సెల్ సెక్రెటరీగా, పటాన్ రియాజ్ ఖాన్ ప్రకాశం జిల్లా లీగల్ సెక్రెటరీగా, అబ్దుల్ రెహాన కృష్ణాజిల్లా మైనారిటీ విభాగం మహిళా అధ్యక్షురాలుగా, అబ్దుల్ ఆజీమ్,ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.సయ్యద్‌అన్వర్,ఎస్ కే.రబ్బాని, మామిడిపాక సాయి,, చీమకుర్తి అవినాష్,ప్రదీప్, అషాఫ్,రాజా,నీరజ్ తదితరులు పాల్గొన్నారు. తొలిత వీరంతా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యుదయానికి పూలే సేవలు చిరస్మరణీయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బడుగు, బలహీన వర్గాల అభ్యుదయానికి మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె అభ్యుదయవాది మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా గ్రీన్ పార్క్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి జీవీఎంసీ కమిషనర్ పి రాజాబాబు, విశాఖ జాయింట్ కలెక్టర్ విశ్వనాథం, ఎంఎల్సి వరదు కళ్యాణి తో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి లర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యుదయానికి మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతులు నిర్వారామ కృషి ఫలితమే నేటి బడుగు జీవుల అభివృద్ధి అని కొనియాడారు. అవిద్య, మహిళా సాధికారత, కుల వివక్షాలపై తిరుగుబాటు బావుట ఎగరవేసి భారతదేశ సమాజంలో నిభిదీకృతమై ఉన్న అజ్ఞానాన్ని పారద్రోలిన విజ్ఞాన జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల కొరకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు మాట్లాడుతూ గతంలో కుల రాసిలో విద్యకు నోచుకోని కుటుంబాలు అధికంగా ఉండేవని, చదువుతోనే మార్పు సాధ్యమని భావించి బడుగు, బలహీన వర్గాలతో పాటు ట్రై విద్యకు, వారి సంక్షేమానికి బీజం నాటారన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఈ పుడమి ఉన్నంతవరకు చిరస్మరనియులేనన్నారు.

తదుపరి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రజలందరికీ సమాన న్యాయం అవసరమని భావించి అణగారిన వర్గాలకు చేయూతనందించారని మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకై అందరము శ్రమిద్దామని, పూలే ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శమని పూలే విధానాలను దేశం ఆచరిస్తుందని, బహుజన వర్గాలై పూలే దంపతులు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488